వాస్తవాలు పలుకు DD9 వార్త
TE TL/26/A2635
తెలుగు దినపత్రిక



## 15 రోజులు గడుస్తున్న పేదలకు అందని రేషన్ బియ్యం

- చేతులెత్తేసిన అధికారులు..రేషన్ బియ్యం కోసం లబ్ధిదారులు ఎదురుచూపులు
- పట్టించుకోని మండల తహసిల్దార్ ?

5




హైదరాబాద్ | సంపుటి : 03 | సంచిక:93 | 15-08-2026 శనివారం | పేజీలు: 08 | వెల 3/-

# డిసెంబర్ 7నుంచి గ్లోబల్ సమ్మిట్



- ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్‌తో సమ్మిట్‌కు ప్లాన్
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు
- క్యూర్ పరిధిలో ఆటోలను ఈవీలుగా మార్చేందుకు పథకం
- స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు
- ఏడు రకాల సన్నాల సాగుకు ప్రోత్సాహం.. ప్రచారం
- మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతలకు రూ.2,100 కోట్ల అంచనా
- కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం

2

# ములుగు నుంచి తొలి అడుగు..

- రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధికి ములుగు వేదిక
- రూ.16,007 కోట్ల భారీ ప్రణాళికకు ఈనెల 16న శ్రీకారం
- పైలాన్ ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్ట్ 14 :**

రాష్ట్ర గ్రామీణ రవాణా రంగంలో సరికొత్త అధ్యాయానికి ములుగు జిల్లా వేదిక కానుంది. గ్రామాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారుల మధ్య మెరుగైన అనుసం ధానం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టనున్న భారీ రహదారి అభివృద్ధి కార్యక్రమానికి ఈ నెల 16న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ములుగు నుంచి శ్రీకారం చుట్టనున్నారు. సుమారు రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న




2

# విద్యతోనే సామాజిక చైతన్యం



- మహనీయుల స్ఫూర్తితో విద్యావంతులు కావాలి
- జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ సభలో సీఎం
- మహనీయుల స్ఫూర్తితో విద్యావంతులు కావాలి
- ఈసారి అడ్వాన్స్‌గా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తాం
- నైపుణ్యం ఉంటేనే ఉద్యోగావకాశాలు
- అందుకే విద్యావ్యవస్థలో సంస్కరణలు
- ఇంత మంచి ప్రభుత్వం మళ్లీ రాదు
- జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ సభలో సీఎం

**హైదరాబాద్, ఆగస్టు 14, :**

చదవు ఒక్కటే ఆత్మగౌరవాన్ని, గుర్తింపును ఇస్తుంది.. తలెత్తుకునేలా చేస్తుంది.. కుల నిర్మూలన జరగాలన్నా సామాజిక చైతన్యం రావాలన్నా అందరూ కలిసి కట్టుగా చదువుకోవడం, జీవించడం ద్వారా సాధ్యం అవుతుంది అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకొస్తున్నామన్నారు. నెక్లెస్ రోడ్డులో జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను శుక్రవారం ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. ఒక వైపు అంబేద్కర్, మరో వైపు ఇందిరా గాంధీ, ఇంకో వైపు పీవీ నరసింహారావు, మరో వైపు జ్యోతి బాపూలే విగ్రహాలను ఇక్కడ ఆవిష్కరించుకున్నామని, వారి స్ఫూర్తితో విద్యలో రాణించాలని పిలుపునిచ్చారు. నెక్లెస్ రోడ్డు చౌరస్తా ఇప్పుడు అద్భుతమైన చౌరస్తాగా మారిందన్నారు. 150 యేళ్ల క్రితం జ్యోతి బాపూలే చదువు ఒక్కటే మార్గమని, తను చదువుకోవడమే కాక తన సతీమణిని చదివించడం ద్వారా ఆదర్శంగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఈ తరం కూడా ఆదర్శ పురుషుడిగా ఆయనను స్మరించుకుంటున్నామంటే అది వారి ఆలోచనా గొప్పతనం అని అన్నారు. తమ ప్రభుత్వంలో జ్యోతి బాపూలే ఆలోచనలను కొనసాగిస్తున్నామంటూ విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. నర్సరీ నుంచి బ్రేక్ ఫాస్ట్‌తోపాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, ఈ విద్యా సంవత్సరం నుంచి రూ.2400 కోట్ల ఫీజు రీయింబర్స్‌ను అడ్వాన్స్‌గా బ్యాంక్ ఖాతాల్లో వేస్తున్నామని సీఎం వివరించారు.

మిగతా 2వ పేజీలో..

## నేరాల స్వరూపం మారుతోంది

సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో అవేర్‌నెస్
రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన
డీజీపీ ఆనంద్ వెల్లడి

2




## టీడీఆర్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం




2

ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్(టీడీఆర్)పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీడీఆర్ జారీ, వినియోగ నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జివో 218 ద్వారా తెలంగాణ బిల్డింగ్ రూల్స్--2012లో సవరణలు చేసింది.

# అక్రమ నిర్మాణాల పై ఏసీపీ సీరియస్

- భారీ షెడ్డు సీజ్
- డిడి9 వార్త ఎఫెక్ట్
- "జోనల్ కమీషనర్ ఎదుట జోరుగా అక్రమ నిర్మాణాలు"కు స్పందన
- షెడ్డు ముందు సీజ్ బ్యానర్లు ఏర్పాటు
- శేరిలింగంపల్లి అక్రమ నిర్మాణాల పై
- టౌన్ ప్లానింగ్ అధికారుల కన్నెర్ర
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



2







**డిడి9 వార్త స్పెషల్ ఇన్వెస్టిగేషన్ విభాగం హైదరాబాద్ :**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి జోనల్ కమిషనరేట్ ఎదురుగా సాగుతున్న అక్రమ నిర్మాణాల పై డిడి9 వార్త వరుస కథనాలు ప్రచురించింది. వరుస కథనాలు వెలువడిన నేపథ్యంలో అక్రమ నిర్మాణాలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఉన్నతాధికారులు స్పందించారు.శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ విభాగంలో నూతన ఏసీపీ గా బాధ్యతలు స్వీకరించిన సురేందర్ రెడ్డికి డిడి9 వార్త అక్రమ నిర్మాణాల పై ప్రచురించిన కథనం తో స్వాగతం పలికింది. ఈ క్రమంలో వచ్చిన వారం రోజుల లోపే ఏసీపీ సురేందర్ రెడ్డి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపారు. శేరిలింగం పల్లి జోనల్ కమిసరేట్ ఎదురుగా సుదర్శన్ నగర్ కాలనీ రోడ్ నంబర్ 3A రోడ్డు చివరన జోనల్ కమిషనరేట్ ఆఫీస్ నుండి బయటకి వస్తే యూటర్న్ చేసుకున్న మొదటి సిగ్నల్ నుండి కుడి వైపు కొండాపూర్ రోడ్డు ప్రారంభంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలను ఉల్లంఘించి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ శ్రీ నారాయణ్ అమిత్ మాలెంపాటి ఆదేశాలతో భారీ షెడ్డు ని ఏసీపీ సురేందర్ రెడ్డి సీజ్ చేసి అక్రమార్కులకు చమటలు పట్టించారు.సీజ్ చేసిన షెడ్డు ముందు సీజ్ బ్యానర్ లు ఏర్పాటు చేసారు.దీంతో అక్రమ నిర్మాణాలపై డిడి9 వార్త మొదటి శీర్షిక మే 21 న "కొండాపూర్ లో కోకొల్లలుగా అక్రమ కట్టడాలు" రెండవ శీర్షిక అగస్ట్7 వ తారీఖున "జోనల్ కమిషనరేట్ ఎదురుగా జోరుగా అక్రమ నిర్మాణాలు"లకి స్పందన లభించింది.అక్రమ నిర్మాణాలను వెలుగులోకి డిడి9 వార్త పై స్థానికులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు అదే విధంగా ప్రచురించిన శీర్షికలో సర్కిల్ పరిధిలో జరుగుతున్న మరిన్ని అక్రమ నిర్మాణాలపై ఏసీపీ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రతీ వ్యక్తికి భరోసాగా మా పాలన

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- రాష్ట్ర, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



**హైదరాబాద్, ఆగస్టు 14, :**

ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా మనకు లభించిన స్వాతంత్ర్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి పేద కుటుంబం ఆత్మగౌరవంతో జీవించేలా, ప్రతి రైతు సంతోషంగా ఉండేలా, ప్రతి యువతకు భవిష్యత్‌పై భరోసా కలిగేలా తెలంగాణను అభివృద్ధి

మిగతా 2వ పేజీలో..




## యూనిఫాం ఉద్యోగాలకు ఏడేళ్ల వయో సడలింపు

- నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు
- గత ఐదేళ్ల సడలింపునకు అదనంగా మరో రెండేళ్లు
- పోలీసు, ఎక్సైజ్, అటవీ సహా పలు శాఖలకు వర్తింపు
- రాబోయే ప్రత్యక్ష నియామకాల్లో ప్రయోజనం
- అభ్యర్థుల విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూల స్పందన

2

**హైదరాబాద్, ఆగస్టు 15, :**

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పోలీసు, ఫైర్ సర్వీసెస్, జైళ్లు, ఎస్పీఎఫ్, ఎక్సైజ్, రవాణా, అటవీ శాఖల్లోని యూనిఫాం ఉద్యోగాల నియామకాలకు గరిష్ట వయోపరిమితిని మరో రెండేళ్లు పెంచింది.

# యూనిఫాం ఉద్యోగాలకు ఏడేళ్ల వయో సడలింపు

**హైదరాబాద్, ఆగస్టు 15, :**

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పోలీసు, ఫైర్ సర్వీసెస్, జైళ్లు, ఎస్పీఎఫ్, ఎక్సైజ్, రవాణా, అటవీ శాఖల్లోని యూనిఫాం ఉద్యోగాల నియామకాలకు గరిష్ఠ వయోపరిమితిని మరో రెండేళ్లు పెంచింది. ఇప్పటికే ఇచ్చిన ఐదేళ్ల సడలింపునకు ఈ రెండేళ్లను అదనంగా కలపడంతో మొత్తం ఏడేళ్ల వయోపరిమితి సడలింపు లభించనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

**అభ్యర్థుల విజ్ఞప్తితో..**

యూనిఫాం ఉద్యోగాల వయోపరిమితి ముగియడంతో నియామక పరీక్షలకు దూరమవుతున్నామని నిరుద్యోగ అభ్యర్థులు చాలాకాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. వారి అభ్యర్థనలను పరిశీలించిన ప్రభుత్వం అదనంగా మరో రెండేళ్ల సడలింపు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఏడాది మే 18న జారీ చేసిన జీవో నంబర్ 87 ద్వారా ఇప్పటికే ఐదేళ్ల సడలింపు కల్పించగా.. తాజాగా దానికి మరో రెండేళ్లు జత చేసింది.

**పలు శాఖల్లో ప్రత్యక్ష నియామకాలకు..**

తాజా ఉత్తర్వుల ప్రకారం పోలీసు, ఫైర్ సర్వీసెస్, జైళ్ల శాఖ, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఎక్సైజ్, రవాణా, అటవీ శాఖల్లోని యూనిఫాం పోస్టుల ప్రత్యక్ష నియామకాలకు ఈ సడలింపు వర్తించనుంది. రాబోయే నియామకాల్లో వయోపరిమితి కారణంగా అవకాశాన్ని కోల్పోయే అభ్యర్థులకు ఇది ప్రయోజనం కల్పించనుంది.

**రిక్రూట్‌మెంట్ సంస్థలకు ఉత్తర్వులు**

ప్రభుత్వ తాజా నిర్ణయానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను తెలంగాణ రాష్ట్ర గెజిట్‌లో ప్రచురించాలని ఆదేశించారు. ఉత్తర్వుల ప్రతులను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖాధిపతులకు పంపించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాబోయే పోలీసు, ఇతర యూనిఫాం ఉద్యోగాల నియామకాల్లో పోటీ పడేందుకు మరింత మంది నిరుద్యోగులకు అవకాశం లభించనుంది.

# విద్యతోనే సామాజిక చైతన్యం

**మొదటిపేజీ తరువాయి**

నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు విద్యతోపాటు స్కిల్స్ నేర్పిస్తున్నామని తెలిపారు. సర్టిఫికెట్లు ఉంటే సరిపోదు.. స్కిల్స్ ఉంటే ఉపాధి లభిస్తుంది అని స్పష్టం చేశారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో రూ.2 లక్షలతో నర్సింగ్ ఉద్యోగాలు సిద్ధంగా ఉన్నాయి.. సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకోవాలి.. ఐటీ నిపుణులు కూడా ఉద్యోగాలు పోయి వెనక్కి వస్తున్నారు అని అన్నారు. 2024లో టాటా సంస్థతో కలిసి 119 నియోజకవర్గాల్లో ఏటీసీలను ఏర్పాటు చేశామని, వీటిల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ.2000 స్టైఫండ్ ఇస్తున్నామని, విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాన్ని నేర్పుతున్నామని సీఎం చెప్పారు. గ్రూప్1 నియామకాలు చేపడితే అందులో 60 శాతం మంది బీసీలు ఉన్నారు.. ఇప్పుడు నూటికి నూరు మార్కులు వచ్చిన విద్యార్థులు 90 శాతం మంది ఉంటున్నారు.. విద్యతో పోటీ బాగా పెరిగిందన్నారు. పోటీ ప్రపంచంలో రాణించాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం.. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తున్నామని వివరించారు. క్రీడల్లో రాణించి పతకాలు తీసుకువస్తే నగదు నజరానాలతోపాటు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది అని ఆయన హామీ ఇచ్చారు. చదువుకుంటేనే అవకాశాలు వస్తాయంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలి అని పిలుపునిచ్చారు. సామాజిక చైతన్యంతో ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు దశాబ్దాలు కొట్లాడారు.. మీ రేవంతన్న దేశంలోనే మొదటిసారి ఎస్సీ వర్గీకరణ చేసి సమస్యను పరిష్కరించారు అని చెప్పారు. బీసీ జనగణన చేయడానికి దేశంలో ఎవరూ ధైర్యం చేయలేదు.. కానీ మేం యేడాదిలో బీసీ జనగణన చేసి బీసీల లెక్క తేల్చాం అన్నారు. కులగణనలో భాగస్వామ్యం పంచుకోకుండా మాజీ ముఖ్యమంత్రులు, మాజీ వ్యతిరేకించారని విమర్శించారు. కులగణన చేసిన మొదటి రాష్ట్రం, చివరి రాష్ట్రం మనదే అన్నారు. బలహీనవర్గాలకు ఉద్యోగాలు కల్పించాలంటే వాళ్ల లెక్క ఉండాలి.. అందుకే కులగణన చేశామని చెప్పారు. ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ వెళ్తున్నామని, గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు పెంచుకోండి, చెప్పులు కుట్టుకోండి, చేపలు పట్టుకోమని చెప్పింది.. బీసీలు రాజ్యాధికారంలో భాగం అడుగుతారన్న ఉద్దేశంతోనే గొర్రెలు, బర్రెలు పెంచుకోమని చెప్పారని విమర్శించారు. ఈ సమాజం చదువుకోవద్దా.. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలు కావద్దా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. చదవు ఒక్కటే తలరాతలు మారుస్తుంది.. తెలంగాణను మారుస్తుంది.. చదువు ఒక్కటే పరిష్కారం.. అదే మార్గం.. తెలంగాణను ప్రపంచ పటంలో పెట్టడానికి చదువే మార్గం అని ఉద్ఘాటించారు. జ్యోతి బాపూలేను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు చట్టసభల్లోకి రావాలి.. డాక్టర్లు, ఇంజనీర్లు కావాలి అని పిలుపునిచ్చారు. నాణ్యమైన విద్యను అందించే బాధ్యత నాది.. నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించే బాధ్యత నాది.. మీ బంగారు భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తా.. ఇంత మంచి అవకాశం మళ్లీ రాదు.. ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలి అని సీఎం విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, అజరుద్దీన్, విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంత రావు, కె.కేశవ రావు, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, ఆర్ కృష్ణయ్య, సురేష్ షెట్కర్, ఎంఎల్ఏలు దానం నాగేందర్, నవీన్ యాదవ్మం, దుల సామేల్, మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, ప్రకాష్ గౌడ్, శ్రీ గణేష్, బీసీ సంఘాల నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితోనే కాంగ్రెస్ పాలన : భట్టి

బలహీనవర్గాల ఆత్మగౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, పూలే దంపతుల ఆశయాల సాధనకు కంకణం కట్టుకుని ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. విద్య, సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పూలే ఆలోచనలను అమలు చేస్తున్నామన్నారు. సామాజిక అసమానతలను పారద్రోలి అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో బతకాలనే లక్ష్యంతో జీవితాంతం కృషి చేసిన మహానుభావులు పూలే దంపతులని ఆయన కొనియాడారు. వారి విగ్రహాలను ఆవిష్కరించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బలహీనవర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామన్నారు. పూలే ఆశయాలను మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేస్తున్న ఏకైక ప్రజా ప్రభుత్వం తమదేనని ఉద్ఘాటించారు. గత ప్రభుత్వ హయాంలో జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లను కేవలం 300మందికే ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆ సంఖ్యను 700కు పెంచినట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయమైన గణాంకాలు అవసరమని గతంలో అనేకసార్లు న్యాయస్థానాలు చెప్పినప్పటికీ ఏ ప్రభుత్వమూ ఆ సాహసం చేయలేదన్నారు. కానీ, దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రంలో శాస్త్రీయంగా కులగణన (సోషియో, ఎకనామిక్, పొలిటికల్ సర్వే) చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామని భట్టి గుర్తుచేశారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో బలహీన వర్గాలు 56 శాతం ఉన్నారని తేల్చామని, ఈ శాస్త్రీయ గణాంకాల ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు లేవని సభలో ఆర్.కృష్ణయ్య ప్రస్తావించిన అంశంపై ఆయన స్పందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం ఏడాది కాలంలోనే ఒక్కో భవనానికి రూ.200 కోట్లు కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా వంద ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పినట్లు వచ్చిన వెంటనే రెసిడెన్షియల్ స్కూళ్లలో డైట్ చార్జీలు 40శాతం, కాస్మెటిక్ చార్జీలు 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసుకునేది వారి మార్గంలో ప్రయాణించి, వారు చెప్పిన సిద్ధాంతాలను అమలు చేసేందుకు, స్ఫూర్తి పొందడానికేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఆ మహానుభావుల స్ఫూర్తి ప్రస్తుత ప్రభుత్వ పాలనలో చాలా స్పష్టంగా కనిపిస్తోందంటూ వారి విగ్రహావిష్కరణలో పాలుపంచుకునే అవకాశం రావడం సంతోషం కలిగిస్తోందన్నారు.

# టీడీఆర్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్ట్ 14 :**

ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్)పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీడీఆర్ జారీ, వినియోగ నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జివో 218 ద్వారా తెలంగాణ బిల్డింగ్ రూల్స్2012లో సవరణలు చేసింది. దీని ద్వారా హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధిలో టీడీఆర్ వినియోగానికి మరింత వెసులుబాటు కల్పించినట్లైంది. నూతన జీవో ప్రకారం ఇకపై హెచ్‌ఎండీఏ చేపట్టే ప్రాజెక్టుల కోసం అవసరమైన/స్వాధీనం చేసుకున్న భూములకు ఆ సంస్థే టీడీఆర్ సర్టిఫికెట్లు జారీ చేయనుంది. జీహెచ్ఎంసి పరిధి సహా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ప్రజా ప్రయోజన/ప్రాజెక్టుల కోసం ఇచ్చే భూములకూ ఈ నియమం వర్తించనుంది. హెచ్‌ఎండీఏ జారీ చేసే టీడీఆర్ సర్టిఫికెట్‌ను ఆ సంస్థ పరిధిలో ఎక్కడైనా వినియోగించుకోవచ్చు/డిస్పోజ్ చేసుకోవచ్చు. అలాగే టీడీఆర్ జారీ పక్రియను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నారు. అదేవిధంగా టీడీఆర్‌కు సంబంధించిన వివరాలు, లెక్కలు, వినియోగంపై ఏకరీతి విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. ఈ మేరకు సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్లకు టీడీఆర్ సర్టిఫికెట్ కాపీ అందజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. బిల్డ్ నౌ వ్యవస్థలో టీడీఆర్ ప్రాసెసింగ్, జారీ, అకౌంటింగ్, వినియోగానికి అవసరమైన మార్పులూ చేసింది. గెజిట్‌లో ప్రచురించిన తేదీ నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని ప్రభుత్వం తెలిపింది.

# ములుగు నుంచి తొలి అడుగు..

**మొదటిపేజీ తరువాయి**

ఈ కార్యక్రమానికి గుర్తుగా ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పైలాన్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తొలి దశలో 2,145 రహదా రులను సుమారు 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. ప్రభుత్వం, బ్యాంకులు, నిర్మాణ సంస్థల భాగస్వామ్యంతో ఆర్థిక వన రులను సమకూర్చుకొని ఈ భారీ రహదారి కార్యక్రమాన్ని క్షేత్రస్థా యిలో కార్యరూపంలోకి తీసుకురానున్నారు. రహదారుల నిర్మాణా న్ని హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో చేపట్టనున్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు సంబంధిత నిర్మాణ సంస్థలే రహదారుల నిర్వహణ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించారు. ఈ బృహత్తర రహదారి అభివృద్ధి కార్యక్రమానికి ములుగు జిల్లా వేదిక కావడం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గం నుంచే ఆమె శాఖకు సంబంధించిన రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుండటం విశేషం. అటవీ, గిరిజన, ఏజెన్సీ ప్రాంతాలు అధికంగా ఉన్న ములుగు జిల్లాను ప్రారంభవేదికగా ఎంపిక చేయడం ద్వారా మారుమూల ప్రాంతాల రహదారి అనుసంధానానికి

# నేరాల స్వరూపం మారుతోంది

**హైదరాబాద్, ఆగస్టు 14, :**

నేరాల స్వరూపం ఎప్పటికప్పుడు మారుతోందని డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారిలో రిటైర్డ్ ఉద్యోగులే ఎక్కువగా ఉంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సురక్ష కా తిరంగా సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సురక్ష కా తిరంగా కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌ను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కొన్నేళ్ల క్రితం వరకు ఫిజికల్ దోపిడీలు జరిగేవని.. కానీ ఇప్పుడు నార్కోటిక్, సైబర్ నేరాలు పెరిగాయని వెల్లడించారు. నార్కోటిక్స్ బారినపడి విద్యార్థులు, యువకులు తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు ఫిర్యాదు చేయడానికి కూడా వెనకాడుతున్నారని చెప్పారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు ఎవరు ఏం అనుకుంటారోనని బయటకు కూడా చెప్పుకోవడం లేదని డీజీపీ అన్నారు. తాము 40 రకాల సైబర్ నేరాలను గుర్తించామని, ఇందులో ఎక్కువగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ ఉంటున్నాయని వివరించారు. తాము ఎంత అడ్డుకట్ట వేస్తున్నా సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ కొత్తగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు.

# ప్రతీ వ్యక్తికి భరోసాగా మా పాలన

**మొదటిపేజీ తరువాయి**

పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర, దేశ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు అండగా రైతుభరోసా, మహిళల ఆర్థిక సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదవాడి ఇంట్లో వెలుగు నిండినప్పుడే స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం గౌరవంగా జీవించే తెలంగాణ నిర్మాణమే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి ఫలాలు చివరి పేదవాడి ఇంటికి చేరినప్పుడే అభివృద్ధికి అసలైన అర్థం ఉంటుందన్నారు. అలా అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వ పనిచేస్తోందని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, సమానత్వం, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో మరింత బలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల ఆశీస్సులతో.. పేదల ముఖాల్లో చిరునవ్వులు, ప్రతి ఇంటా వెలుగులు నింపే దిశగా మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మరింత బలంగా ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి తెలంగాణ కుటుంబంలో కొత్త ఆశలు, కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# డిసెంబర్ 7నుంచి 'గ్లోబల్ సమ్మిట్'

**హైదరాబాద్, ఆగస్ట్ 14,**

రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను గతేడాది కంటే మరింత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈసారి ప్రత్యేకంగా ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్‌తో ఈ సమ్మిట్‌ను ప్లాన్ చేస్తున్నారు. అంతేకాక ఇప్పటివరకు స్టార్టప్‌లు సాధించిన విజయాలు, సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శుక్రవారం జరిగింది. ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలసి డియాకు వివరించారు. ఎంపి రఘురామిరెడ్డి కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతోపాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. ప్రధానంగా రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ సదస్సు జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో ఇప్పటికే తెలంగాణ స్టార్టప్‌లు, పరిశ్రమలు సాధించిన విజయాలు, వివిధ రంగాల కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. ముఖ్యంగా

# తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం

- **మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు**

**హైదరాబాద్, ఆగస్టు 14, :**

తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు ప్రకటించారు. విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పతకాలను ప్రకటించారు. ఇందులో 3 గ్యాలంట్రీ మెడల్స్, 2 విశిష్ట సేవా పతకాలు, 10 ప్రతిభావంతమైన సేవా పతకాలు ఉన్నాయి. వీరత్వానికి ప్రతీకగా అందించే గ్యాలంట్రీ మెడల్‌స్‌కు తెలంగాణకు చెందిన ముగ్గురు జూనియర్ కమాండోలు ఎంపికయ్యారు. బి.సత్యారావు, కె.సందీప్ కుమార్, జె.వంశీకృష్ణ ఈ పతకాలను అందుకోనున్నారు. విధి నిర్వహణలో ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అసాధారణ తెగువకు గుర్తింపుగా వీరికి ఈ పురస్కారం దక్కింది. దీర్ఘకాలంగా అత్యుత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి ఇచ్చే విశిష్ట సేవా పతకాల విభాగంలో ఇద్దరిని ఎంపిక చేశారు. విధి నిర్వహణలో నిబద్ధత, సమర్థత, సేవా ప్రస్థానాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఇక విధుల్లో ప్రతిభ, అంకితభావం, నిరంతర సేవలను గుర్తిస్తూ మరో 10 మందికి మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ ప్రకటించారు. ఏటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు, అగ్నిమాపక, హోంగార్డ్స్, పౌర రక్షణ, కారాగార సేవల సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో పతకాలను ప్రకటిస్తుంది.




# అక్రమ నిర్మాణాల పై ఏసీపీ సీరియస్

**డిడి9 వార్త స్పెషల్ ఇన్వెస్టిగేషన్ విభాగం హైదరాబాద్ :**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో గత కొన్నాళ్లుగా అడ్డు అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి గత ఏసీపీ వెంకటరమణ నేతృత్వంలో అక్రమ నిర్మాణాలను అదుపు చేసి ఆపిన దాఖలాలు ఏ ఒక్కటి లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాదు అక్రమ నిర్మాణదారులతో సహవాసం చేసిన ఏసీపీ అక్రమ నిర్మాణ దారులకు పరోక్షంగా సహాయ సహకారాలు అందించారని విమర్శలు సైతం గట్టిగా వినిపిస్తున్నాయి. శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని సుదర్శన్ నగర్ కాలనీ లో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ భారీ షెడ్డు నిర్మాణం పై అధికారులు కొరడా ఝులిపించారు. శేరిలింగం పల్లి జోనల్ పరిధిలో అరబిందో రోడ్డు చివరన బాపిరెడ్డి కాలనీ ప్రారంభంలో షెడ్డులు, మారుతి నగర్, హైటెన్షన్ రోడ్, కొండాపూర్ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలపై గత కొన్ని రోజులుగా డిడి9 వార్త వరుస కథనాలను ప్రచురించింది. వెలువడిన వరుస శీర్షికలతో అక్రమ నిర్మాణాలను వెలుగులోకి తీసుకువచ్చింది జీప్లస్ టు అనుమతి తీసుకుని ఆ పై జీప్లస్ ఫైవ్ వరకు నిర్మాణాలను చేపట్టిన విధానాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించింది సీజ్ చేసిన షెడ్డు తో పాటు మిగిలి ఉన్న అక్రమ నిర్మాణాలన్నింటి మీద ఏసీపీ దృష్టి సారించి అక్రమ నిర్మాణాలను కూల్చి వెయ్యాలని ఈ సందర్భంగా డిడి9 వార్త ద్వారా స్థానికులు కోరుతున్నారు సుదర్శన్ నగర్ కాలనీ రోడ్డు నంబర్ 6B ప్రారంభంలో రెండు భవనాలను కలిపి ఐదు అంతస్తుల పైన అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారు. అలాగే రోడ్ నంబర్ 7A ప్రారంభంలో నరేష్ కిరాణా ఎదురుగా సెట్బ్యాక్స్ లేకుండా ఫైర్ అనుమతులు లేకుండా ఐదు అంతస్తుల పైన నిర్మాణాలు జరుపుతుండడం విశేషం. అలాగే సుదర్శన్ నగర్ కాలనీ నుండి చందా నగర్ కొత్తగ వేస్తున్న అరబిందో రోడ్డు మార్గంలో హాల్మార్క్ ఆల్టస్ ఎదురుగా నిబంధనలు గాలికి వదిలేసి అక్రమంగా ఐదు అంతస్తుల భవనాలు, షెడ్డులు నిర్మిస్తున్నారు. అలాగే మారుతి నగర్ లో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. సాయ్ రామ్ టిఫిన్స్ ఎదురుగా రామ్ మెన్స్ హాస్టల్ పక్కన సాయి కీర్తి పక్కన బిగ్ బాస్కెట్ పక్కననే భారీ షెడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయి నాలుగు ఐదు అక్రమ కట్టడాలు టీ వనం వెనుక వైపు అక్రమ నిర్మాణాలు ఐదు ఆరు అంతస్తుల పైననే నిర్మాణాలు జరుపుతున్నారు అలాగే పిండి వంటలు ఎదురుగా వెనుక వైపు సైతం అక్రమ నిర్మాణాలు అధికంగా జరుగుతున్నాయి. కొండాపూర్‌లోని రాజరాజేశ్వరి కాలనీ, పోలీస్ కాలనీ రోడ్, పార్క్ అవెన్యూ కాలనీ, శ్రీరామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రస్తుతం అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. గోదావరి మెస్ కు వెళ్లే రహదారి ప్రారంభంలో కుడి వైపున ఆకుపచ్చ బట్ట కట్టి నిర్మిస్తున్న భారీ భవనం ఆరు అంతస్తులకు పైగా నిర్మాణం కొనసాగుతోంది . నవ్య జ్యువెల్ సమీపంలో, శ్రీ దత్త నిలయం 4565/4F పక్కన, పార్క్ అవెన్యూ కాలనీ ఎదురుగా, లక్ష్మీ నివాస్ ఎదురుగా, ఆరంభం హోటల్ పక్కన, ఫిట్నెస్ స్టూడియో పక్కన కూడా నిబంధనలకు విరుద్ధంగా జరుపుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఏసీపీ సురేందర్ రెడ్డిని స్థానికులు కోరుతున్నారు


















## ఖాదర్ మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**మణుగూరు.ఆగస్టు 14(డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ITI కాలేజ్ సమీపంలో నివాసం ఉంటున్న ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత ఎండీ. ఖాదర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి ఎండీ. ఖాదర్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎండీ. ఖాదర్ మృతిపట్ల ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విద్యారంగంలో ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు, విద్యార్థులకు, సన్నిహితులకు తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ అధ్యక్షులు, మైనారిటీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ విద్యాసంస్థల అధినేత ఖాదర్ సార్ ఇక లేరు..

- దిగ్భ్రాంతికి గురైన విద్యార్థులు, ఉపాధ్యాయులు పట్టణ ప్రజలు.
- సంతాప సూచకంగా సెలవు ప్రకటించిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు.



**మణుగూరు.ఆగస్టు 14 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో విద్యారంగంలో తనదైన ముద్ర వేసిన ఎక్సలెంట్ విద్యాసంస్థల అధినేత ఖాదర్ సార్ ఇక లేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం తుదిశ్వాస విడిచారు.ఖాదర్ సార్ మృతి వార్త మణుగూరు ప్రజలను, విద్యార్థులను, ఉపాధ్యాయులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఎక్సలెంట్ విద్యాసంస్థల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేశారు.ఎక్సలెంట్ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. వారందరి విజయాల వెనుక ఖాదర్ సార్ అందించిన విద్యా ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఎంతో కీలకమైంది. ఆయన మృతి విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు తీరని లోటుగా మారింది. "ఖాదర్ సార్ ఇక లేరు" అనే వార్తను మణుగూరు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటున్నారు.ఖాదర్ సార్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని పలువురు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఖాదర్ సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన అందించిన విద్యా వెలుగులు, తీర్చిదిద్దిన విద్యార్థుల రూపంలో ఎప్పటికీ నిలిచిపోతాయి.

## నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు.ఆగస్టు 14(డి డి 9వార్త)**



పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాలు, బలిదానాల ఫలితంగా మనం ఈరోజు అనుభవిస్తున్న స్వేచ్ఛాయుత భారతదేశం మనకు లభించిందని, బ్రిటీష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ పవిత్రమైన రోజున మనమంతా స్మరించుకోవాలి అని ఆయన అన్నారు.మనకు లభించిన స్వాతంత్ర్యం కేవలం హక్కు మాత్రమే కాదు, అది ఒక గొప్ప బాధ్యత కూడా అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు.దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, సామాజిక సమానత్వం, పేదల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరం మన వంతు కృషి చేయాలనీ, ముఖ్యంగా యువత విద్య, విజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకొని దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా "మనం భారతీయులం" అనే ఐక్యతా భావంతో ముందుకు సాగినప్పుడే స్వాతంత్ర్య సమర యోధులు కలలు కన్న భారతదేశాన్ని నిర్మించగలం అని ఆయన తెలిపారు. మన పినపాక నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మరింత అంకిత భావంతో పనిచేస్తూ, ప్రతి కుటుంబం సంతోషంగా, ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో పయనించేలా మనమంతా కలిసి ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని...సమైకృతతో, సేవాభావంతో, దేశభక్తితో నూతన భారత నిర్మాణంలో భాగస్వాములమవుదాం అని తన శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు.

# ఆగస్టు 15.. ఒక తేదీ కాదు.. కోట్లాది త్యాగాల ఫలితం

- స్వాతంత్ర్యం ఎవరి వల్ల వచ్చింది? చరిత్ర చెప్పే సమాధానం ఇదే

**వాజేడు ఆగస్టు 14 (డీడీ9 వార్త):**

గాంధీ నుంచి భగత్‌సింగ్ వరకు.. గిరిజనుల నుంచి నావికుల వరకు ఎన్నో పోరాటాల సమాహారం 1947 ఆగస్టు 15.. భారత చరిత్రలో ఎప్పటికీ చెరిగిపోని రోజు. దాదాపు రెండు శతాబ్దాల బ్రిటిష్ వలస పాలనకు ముగింపు పలుకుతూ భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిన రోజు. ప్రతి ఏటా ఈ రోజున జాతీయ జెండాను ఎగురవేస్తాం. దేశభక్తి గీతాలు ఆలపిస్తాం. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటాం. అయితే.. "భారతదేశానికి స్వాతంత్ర్యం ఎవరి వల్ల వచ్చింది?" అనే ప్రశ్నకు ఒకే ఒక్క పేరు చెప్పడం చరిత్రను చాలా చిన్నదిగా చూడటమే.

**ఒకరి పోరాటం కాదు.. అనేక తరాల త్యాగం**

భారత స్వాతంత్ర్యం ఒక్క నాయకుడి వల్ల వచ్చినది కాదు. దశాబ్దాల తరబడి సాగిన ప్రజా ఉద్యమాలు, రాజకీయ పోరాటాలు, విప్లవోద్యమాలు, సాయుధ పోరాటాలు, రైతులు, కార్మికులు, గిరిజనులు, విద్యార్థులు, మహిళలు చేసిన త్యాగాల సమ్మేళనమే స్వాతంత్ర్యం.

మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల ద్వారా కోట్లాది ప్రజలను స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేశారు. అదే సమయంలో సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలోని ఆజాద్ హింద్ ఫౌజ్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి ప్రతీకగా నిలిచింది. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి విప్లవకారులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ పాలనను సవాలు చేశారు.




**నావికుల తిరుగుబాటు.. కీలక పరిణామం**

1946లో జరిగిన రాయల్ ఇండియన్ నేవీ తిరుగుబాటు కూడా స్వాతంత్ర్యానికి ముందు జరిగిన ముఖ్యమైన పరిణామాల్లో ఒకటి. భారత నావికుల్లో పెరుగుతున్న అసంతృప్తి బ్రిటిష్ పాలకులకు సైనిక వ్యవస్థలోనూ వ్యతిరేకత పెరుగుతోందనే సంకేతాన్ని ఇచ్చింది.

**గిరిజనులు, రైతులు, కార్మికుల పోరాటం**

స్వాతంత్ర్య ఉద్యమం పట్టణాల్లోని రాజకీయ నాయకులకే పరిమితం కాలేదు. దేశంలోని అనేక ప్రాంతాల్లో రైతులు, కార్మికులు, గిరిజనులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. తెలుగు నేలపై అల్లూరి సీతారామరాజు గిరిజనులను సమీకరించి బ్రిటిష్ అటవీ విధానాలకు, ఆంక్షలకు వ్యతిరేకంగా పోరాటం నడిపారు. ఇలాంటి అనేక స్థానిక పోరాటాల్లో పాల్గొన్న వారి పేర్లు చరిత్ర పుస్తకాల్లో లేకపోయినా.. వారి త్యాగాలు స్వాతంత్ర్య పోరాటంలో భాగమే.

**గాంధీజీ పాత్రను విస్మరించలేం**

గాంధీజీ పాత్రను తగ్గించడం చరిత్రకు న్యాయం కాదు. అదే సమయంలో స్వాతంత్ర్యం ఆయన ఒక్కరి వల్లే వచ్చిందని చెప్పడం కూడా పూర్తి చరిత్ర కాదు. గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని విస్తృత ప్రజా ఉద్యమంగా మార్చారు. అహింసా మార్గంలో బ్రిటిష్ పాలనను ఎదుర్కొనే శక్తిని ప్రజల్లో పెంచారు. మరోవైపు విప్లవకారులు, సాయుధ పోరాటకారులు తమదైన మార్గాల్లో బ్రిటిష్ పాలనపై ఒత్తిడి పెంచారు.

**బ్రిటన్ ఎందుకు భారత్‌ను వదిలింది?**

రెండో ప్రపంచ యుద్ధం అనంతరం బ్రిటన్ ఆర్థికంగా, రాజకీయంగా, సైనికంగా బలహీనపడింది. భారత దేశంలో కొనసాగిన ప్రజా ఉద్యమాలు, ఆజాద్ హింద్ ఫౌజ్ ప్రభావం, 1946 నౌకాదళ తిరుగుబాటు వంటి పరిణామాలు బ్రిటిష్ పాలనకు పరిస్థితులను మరింత క్లిష్టంగా మార్చాయి. అందుకే 1947 స్వాతంత్ర్యం ఒకే సంఘటన ఫలితం కాదు. ప్రజా ఉద్యమం, రాజకీయ పోరాటం, విప్లవోద్యమం, సైనిక అసంతృప్తి, అంతర్జాతీయ పరిస్థితులు కలిసి బ్రిటిష్ పాలన ముగిసే పరిస్థితిని సృష్టించాయి.

**స్వాతంత్ర్య దినోత్సవం నాడు గాంధీజీ ఎక్కడ ఉన్నారు?**

1947 ఆగస్టు 15న ఢిల్లీలో స్వాతంత్ర్య వేడుకలు జరుగుతున్న సమయంలో మహాత్మా గాంధీజీ అధికారిక వేడుకల్లో పాల్గొనలేదు. దేశ విభజన కారణంగా చెలరేగిన మత కలహాల మధ్య శాంతి కోసం ఆయన కలకత్తాలో ఉన్నారు.

**స్వాతంత్ర్యంతో పాటు విభజన విషాదం**

ఆగస్టు 15 ఆనందంతో పాటు విషాదాన్ని కూడా తీసుకొచ్చింది. భారత్ విభజనతో భారత్, పాకిస్తాన్ అనే రెండు దేశాలు ఏర్పడ్డాయి. భారీ స్థాయిలో ప్రజల వలసలు, మత హింస చోటుచేసుకున్నాయి. అందుకే ఆగస్టు 15 ఒకవైపు స్వేచ్ఛకు ప్రతీక, మరోవైపు విభజన బాధను గుర్తుచేసే రోజు. స్వాతంత్ర్యాన్ని కాపాడటం మన బాధ్యత జెండా ఎగురవేయడం, దేశభక్తి గీతాలు పాడటం మాత్రమే స్వాతంత్ర్య దినోత్సవం కాదు. అవినీతికి వ్యతిరేకంగా నిలబడటం, మహిళలను గౌరవించడం, కులమత విద్వేషాలకు దూరంగా ఉండటం, పేదలకు అండగా నిలవడం, విద్యను ప్రోత్సహించడం, ప్రకృతిని కాపాడటం, రాజ్యాంగ విలువలను గౌరవించడం కూడా దేశభక్తి రూపాలే.

**ముగింపు**

ఎర్రకోటపై ఎగిరిన త్రివర్ణ పతాకం వెనుక ఒక్కరి కథ లేదు.
అది జైలుకు వెళ్లిన వారి కథ..
అది ఉరితాడును ముద్దాడిన వీరుల కథ..
అది అడవుల్లో పోరాడిన గిరిజనుల కథ..
అది పొలాల్లో పోరాడిన రైతుల కథ..
అది కర్మాగారాల్లో పోరాడిన కార్మికుల కథ.. అది ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థుల కథ..అది కుటుంబాలను, ఆస్తులను, జీవితాలను త్యాగం చేసిన మహిళల కథ.. అది పేర్లు చరిత్రలో నిలవకపోయినా దేశం కోసం తమ వంతు చేసిన కోట్లాది భారతీయుల కథ. కాబట్టి ఆగస్టు 15ను కేవలం సెలవు రోజుగా చూడకూడదు. మనకు స్వాతంత్ర్యం ఎలా వచ్చింది? దాని కోసం ఎవరు త్యాగం చేశారు? ఆ స్వాతంత్ర్యాన్ని కాపాడేందుకు మనం ఏం చేస్తున్నాం? ఈ మూడు ప్రశ్నలను ప్రతి భారతీయుడు తనను తాను అడిగిన రోజే నిజమైన స్వాతంత్ర్య దినోత్సవం. స్వాతంత్ర్యం మన పూర్వీకుల త్యాగం.. దేశ భవిష్యత్తు మన బాధ్యత.

# ప్రభుత్వ కళాశాలల్లో పీజీ, మరియు వృత్తి విద్యా కోర్సులు మంజూరు చేయాలని కోరుతూ..

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేసిన ప్రజా ప్రతినిధులు.

**మణుగూరు.ఆగస్టు 14(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య, వృత్తి విద్యా అవకాశాలను మరింత విస్తరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సులను మంజూరు చేయాలని వారు కోరారు. మణుగూరు మండలంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది




విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, స్థానికంగానే పీజీ విద్య అందుబాటులోకి వస్తే విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు.అదే విధంగా మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించే వృత్తి విద్యా (Vocational) కోర్సులను మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం మణుగూరు, పినపాక నియోజకవర్గ పరిధిలోని గిరిజన, గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారికి నైపుణ్య ఆధారిత విద్య అందించడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్సులు అందుబాటులోకి వస్తే మణుగూరు మండలంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్య, నైపుణ్య విద్య మరింత చేరువ అవుతుందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ రెండు అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి, అవసరమైన అనుమతులు మరియు కోర్సులు మంజూరు అయ్యేలా ప్రభుత్వ స్థాయిలో కృషి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కోరారు. వినతి పత్రాలను స్వీకరించిన ఎమ్మెల్యే విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం కోసమే విద్యా యాత్ర

- మన ఎమ్మెల్యే-మన బడి
- గౌరవ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చొరవతో ప్రత్యేక కార్యక్రమం...

**అశ్వరావుపేట:ఆగస్టు14 (డిడి 9 వార్త)**

అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి మండల కేంద్రంలోని కమలాపురం గిరిజన సంక్షేమ నివాస పాఠశాలలో నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా విద్యా యాత్ర – మన ఎమ్మెల్యే.. మన బడి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలు, విద్యా వికాసానికి తోడ్పడే 'ఉద్దీపనం – 3' సంచికను శాసన సభ్యులు శ్రీ జారే ఆదినారాయణ ఆవిష్కరించారు. అనంతరం ఆయన నేరుగా తరగతి గదులకు వెళ్ళి విద్యార్థుల విద్యా ప్రమాణాలను వారి చదువులోని మెళకువలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో ఆత్మీయంగా ముఖాముఖి సంభాషించి, ఉన్నత ఆశయాలతో చదివి భవిష్యత్తులో భావి భారత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడం, విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే లక్ష్యంగా గౌరవ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను, చొరవను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. ఆయన నిరంతర సహకారంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేటివంటి



స్ఫూర్తిదాయక కార్యక్రమాలు నియోజకవర్గంలో విజయవంతంగా సాగుతున్నాయని పాఠశాల సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏటీడీఓ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రెపరెపలాడిన 200 మీటర్ల మువ్వన్నెల పతాకం...






- **జాతీయ పతాక ప్రదర్శనలో దేశభక్తిని చాటుకున్న నవ యువత..**
- **భారతీయ సేవా సమితి సభ్యులు దుగ్గి బ్రహ్మ తేజ, మరియు మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి ఆధ్వర్యంలో..**
- **ఘనంగా 200 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన విజయవంతం.**

**మణుగూరు.ఆగస్టు 14(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో 80 వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు మణుగూరు అశోక్ నగర్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా సురక్ష బస్టాండ్ వరకు 200 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. భారతీయ సేవా సమితి సభ్యులు దుగ్గి బ్రహ్మతేజ ఆధ్వర్యంలో ఘనంగా 200 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన, ర్యాలీ ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, దేశభక్తులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. భారతీయ సేవా సమితి సభ్యుడు దుగ్గి బ్రహ్మతేజ మాట్లాడుతూ.. మణుగూరు పట్టణంలో ఈ రెండు వందల మీటర్ల జాతీయ జెండా ప్రదర్శనలో యువత ఎంతో చైతన్యవంతులు అవుతారని, దేశం పై భక్తిని యువతలో పెంపొందించడమే లక్ష్యంగా యువత పెడదోవ పట్టకుండా, చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దేశం పై ప్రేమను, కుటుంబం పై అభిమానాన్ని పెంపొందించుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఈ మువ్వన్నెల జెండా ప్రదర్శన ఎంతో దోహద పడుతుందని యువత చైతన్యవంతులై దేశ రక్షణలో, దేశభక్తిలో ముందుండి బంగారు భవిష్యత్తుని నిర్మించుకుంటారనే ఉద్దేశంతోనే ఎంతో గొప్పగా ఈ రెండు వందల మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన నిర్వహించామని, సహకరించిన విద్యార్థులు,పుర ప్రముఖులు, దేశభక్తులు, పలు సంఘాల నాయకులు ఈ ర్యాలీలో పాల్గొనడం హర్షణీయం అన్నారు.

# బిజెపి మతోన్మాద శక్తులకు త్వరలోనే దేశ ప్రజలు ఘోరీ కట్టడం ఖాయం..

- **జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.**
- **కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పై బిజెపి మతోన్మాద శక్తులు చేసిన దళిత వివక్షతకు నిరసనగా..**
- **కొత్తగూడెంలో కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ, సత్యాగ్రహ దీక్ష..**
- **రైల్వే స్టేషన్ సెంటర్ లో గాంధీ విగ్రహం వద్ద సత్యాగ్రహం.**

**మణుగూరు.ఆగస్టు 14(డి డి 9వార్త)**




ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభ వేదికపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగం అనంతరం బిజెపి మతోన్మాద శక్తులు అక్కడ వేదికను గంగా జలాలతో శుద్ధిచేసి దళిత వివక్షతను ఎత్తి చూపి దళిత జాతిని అవమానించిన ఘటనకు నిరసనగా నేడు దేశవ్యాప్తంగా ఏఐసీసీ, రాష్ట్రంలో పిసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో కొత్తగూడెంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించి సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. తొలుత కొత్తగూడెం పాత బస్ డిపో సెంటర్ నుండి ర్యాలీగా సూపర్ బజార్ మీదుగా రైల్వే స్టేషన్ సెంటర్ కు చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గాంధీ విగ్రహం ముందు సత్యాగ్రహ దీక్షను నిర్వహించారు. ఈ సత్యాగ్రహ నిరసన దీక్షను ఉద్దేశించి డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ, మల్లికార్జున్ ఖర్గే పై జరిగిన వివక్ష అవమానకర దాడి యావత్ దేశ దళిత జాతి పై బహుజనులపై, పేదబడుగు బలహీన వర్గాలపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న అశ్వరావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, మతోన్మాత శక్తులను ప్రోత్సహిస్తూ, దళిత బడుగు బలహీన వర్గాల జాతీయ నాయకులపై దాడులు వివక్షతలు కొనసాగిస్తూ.. రాజ్యాంగాన్ని అవమానిస్తున్న మోడీ ప్రభుత్వం పతనం కాక తప్పదని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ళ మురళి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు,, జై సంవిధాన్ బచావో రాష్ట్ర నాయకులు ఏనుగుల అర్జున్ రావు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు మంద హనుమంతు ప్రధాన కార్యదర్శులు ఎం పెద్దబాబు నాగార్జున రాజేంద్రప్రసాద్, కోశాధికారి కొదదుమురి శ్రీనివాసరావు , ఆంతోటి పాల్, సత్య ప్రసాద్, చీకటి శ్రీను, మండల- పట్టణ అధ్యక్షులు పరమేష్ యాదవ్, భువన సుందర్ రెడ్డి,, నర్రా అజయ్ కుమార్, జేమ్స్ సునీల్ నాయకులు పూనెం శ్రీనివాస్, పినారి నవీన్, చింతలపూడి రాజశేఖర్, సూర్యం, కొల్లా లక్ష్మీనారాయణ, శేఖర్, కృష్ణారెడ్డి, నారాయణ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ నాయకత్వం, పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి...





- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
- **నీటి వనరులను పరిరక్షిస్తూ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి**
- **జిల్లాలోని అత్యుత్తమ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు**
- **ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలి**
- **కలకోట పెద్ద చెరువు, మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధి పురోగతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/బోనకల్,ఆగస్టు14,(డీడీ9 వార్త):**

ఖమ్మం జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులు, చెరువులు, సరస్సులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోనకల్, మధిర మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోనకల్ మండలంలోని కలకోట పెద్దచెరువు వద్ద పర్యాటక అభివృద్ధికి మంజూరైన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి ప్రతిపాదనలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధిర మండలంలోని మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్ బ్లాక్ తదితర నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తినా సహించేది లేదని స్పష్టం చేశారు. మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అభివృద్ధి పనులను రూపొందించాలన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం సహజ వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అన్నారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నీటి వనరులు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధిలో భాగంగా జీ+1 తరహాలో రెండు కాటేజీలు, రిసెప్షన్, కిచెన్–రెస్టారెంట్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా కలకోట పెద్దచెరువు బండ్ విస్తరణ, పర్యాటక అభివృద్ధి కోసం జీ+1 తరహాలో మూడు కాటేజీలు, రిసెప్షన్, కేఫెటీరియా, పార్కింగ్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగేలా, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందేలా, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, మధిర తహసీల్దారు రాంబాబు, బోనకల్ తహసీల్దారు సి ఎచ్ సుధాకర్,ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్తగా బాధ్యతలు చేపట్టిన అర్జీ-1 పర్సనల్ మేనేజర్‌కు ఘన సన్మానం.



**డిడి9వార్త / రామగుండం ఆగష్టు 15:**

గోదావరిఖని: అర్జీ–1 ఏరియాలో నూతనంగా పర్సనల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన అధికారికి డిడి9వార్త రిపోర్టర్ బెక్కం వీరేందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.నూతన పర్సనల్ మేనేజర్‌కు శుభాకాంక్షలు తెలిపిన డిడి9వార్త రిపోర్టర్, ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. సంస్థ అభివృద్ధితో పాటు ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన పర్సనల్ మేనేజర్ మాట్లాడుతూ అందరి సహకారంతో విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిడి9వార్త రిపోర్టర్ బెక్కం వీరేందర్ తో పాటు భూక్యా దీపక్ కుమార్ నాయక్,కొత్తపల్లి శశికాంత్.పలువురు సిబ్బంది పాల్గొని నూతన అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా తొలి శ్రావణ శుక్రవార పూజలు



**మంగపేట,ఆగస్టు 14డీడీ9 వార్త**

మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో తొలి శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నులపండువగా నిర్వహించారు. శ్రావణ మాసం ప్రారంభం కావడంతో ఆలయంలో ఉదయం నుంచే ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వంశీఆచార్యులు పర్యవేక్షణలో మహిళలతో ప్రత్యేక సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నిష్టతో స్వామివారికి అర్చనలు చేసి, తమ సౌభాగ్యం, కుటుంబ క్షేమం కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులకు, పూజలో పాల్గొన్న మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, భక్తులు మరియు ఆలయ నిర్వాహకులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమ్స్ లో చికిత్స పొందుతున్న బాధితురాలికి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం .వెంకట్రావు భరోసా

### రూ.5 లక్షల ఎల్‌వోసీ అందజేత



**భద్రాచలం , ఆగస్టు 14 (డిడి9 వార్త)**

అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుమ్ముగూడెం మండలం బైరాగులపాడుకు చెందిన తుర్రం మహేశ్వరి కుటుంబానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆర్థిక భరోసా కల్పించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ ఓసీ ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మహేశ్వరి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే ఎల్ ఓసీ ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడమే ప్రజాసేవకు అసలైన అర్థమన్నారు. అత్యవసర వైద్య చికిత్సకు ప్రభుత్వం అందించే సహాయాన్ని అర్హులకు అందేలా కృషి చేస్తామని తెలిపారు. తమ కుటుంబానికి ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు మహేశ్వరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి రామకృష్ణ, గుండెపల్లి హనుమంతురావు, కంప్యూటర్ ఆపరేటర్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాల పంపిణీ

**బాన్సువాడ, ఆగస్టు 14(డిడి9 వార్త):**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం జాతీయ జెండాలను పంపిణీ చేశారు.విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతలే రమేష్, లయన్ సభ్యుడు మేరు భరత్, గ్రామ యువకులు అబ్దుల్ నయీం, ఆసిఫ్, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజులు గడుస్తున్న పేదలకు అందని రేషన్ బియ్యం

- చేతులెత్తేసిన అధికారులు..రేషన్ బియ్యం కోసం లబ్ధిదారులు ఎదురుచూపులు
- పట్టించుకోని మండల తహసిల్దార్ ?
- బియ్యం పంపిణీ ఆలస్యానికి కారణం ఏమిటి?
- అసలు ఆ గ్రామంలో ఏం జరుగుతుంది...?



**బోనకల్,ఆగస్టు 14, (డీడీ9 వార్త):**

ప్రతి పేదవాడు ఆకలితో అలమటించకూడదని, ప్రభుత్వాలు పేదవాళ్ళను గుర్తించి ప్రతి పేదవాడికి నెలకు 6 కేజీల బియ్యాన్ని అందిస్తున్నారు.వర్షాకాలం నేపథ్యంలో ప్రభుత్వం ఈనెల మూడు నెలల రేసున్న ఒకేసారి అందించాలని నిర్ణయించింది.ప్రతి గ్రామంలో ఒకటో తేదీ నుండి రేషన్ బియ్యం పంపిణీ మొదలుపెట్టగా,బోనకల్ మండలంలోని పెద్దబీరవల్లి గ్రామంలో మాత్రం సుమారు 750 రేషన్ కార్డులు ఉండగా ఇప్పటి వరకూ 15వ తేదీ వచ్చినా కానీ రేషన్ బియ్యం 10 శాతం మంది లబ్ధిదారులకు అందలేదు.వివరాలు పరిశీలిస్తే గతంలో రేషన్ పంపిణీ చేసిన డీలర్ పెద్దప్రోలు బసవయ్య మరణించగా అతని కుమారుడు పెద్దప్రోలు కోటేశ్వరరావును కారుణ్య నియమాకం కింద డీలర్ గా నియమించారు.కానీ అతను తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఆ నియామకాన్ని పొందాడని అదే గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు,తక్షణమే స్పందించిన ఆర్డీఓ పెద్దబీరవల్లి రేషన్ షాపు నిర్వహణ ప్రస్తుత డీలర్ పెద్దప్రోలు కోటేశ్వరరావును హోల్డ్ లో పెట్టాలని అతనిపై విచారణకు ఆదేశిస్తూ నోటీస్ జారీ చేశారు,తాహసిల్దార్ తక్షణమే రేషన్ ఇవ్వకుండా ఆపడం జరిగినది.ఇదిలా ఉండగా ఈ తతంగం అంతా జరిగి పది రోజులు అవుతున్న ఇంతవరకు రేషన్ షాపు ను దగ్గర్లో గల డీలర్కో లేక ఇన్చార్జి గా ఉన్న వారికో అప్పగించాల్సిన అధికారులు మౌనం వహించడంపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు,ఈ విషయంపై ఎలాంటి విచారణ చేపట్టకుండా తాత్పర్యం చేస్తూ పేదలకుందవలసిన రేషన్ బియ్యంను ఇవ్వకుండా జాప్యం చేయడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు.తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో నియామకం పొందిన డీలర్ కు మండల తాసిల్దార్ కార్యాలయం నుండి ఓ అధికారి సహాయ సహకారాలు అందినట్టు గ్రామంలో గుసగుసలు వినపడుతున్నాయి.ఇప్పటికైనా ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి విచారణ పేరుతో కాలయాపన చేయకుండా,తక్షణమే ఇన్చార్జి డీలర్ ను నియమించి రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు అందించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**తహసీల్దార్ సిహెచ్ సుధాకర్ వివరణ:**

ఆర్డీఓ ఆదేశాలతో సదరు డీలర్ పై విచారణ చేపట్టమని తహసిల్దార్ సుధాకర్ తెలిపారు.అప్పటి వరకు ఇన్చార్జి డీలర్ కొనసాగించాలని లెటర్ రాశామన్నారు,విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కమలాపురం శివారులో దారుణ హత్య

- భార్యతో కలిసి వ్యక్తిపై గొడ్డలితో దాడి – నిందితులు పోలీసుల అదుపులో

**మంగపేట ఆగస్టు14డీడీ9 వార్త**




కమలాపురం గ్రామ శివారులోని పుల్లంశెట్టి శ్యామ్‌కుమార్ వ్యవసాయ భూమిలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటనకు సంబంధించి భార్యాభర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని, హత్యకు ఉపయోగించిన గొడ్డలి, నిందితుడు ధరించిన అంగీని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూరేడుపల్లి గ్రామానికి చెందిన కొప్పుల నర్సింగరావు (40), అతని భార్య కొప్పుల లక్ష్మి (55), గొంది గూడెం గ్రామానికి చెందిన తాటి శేషుకుమార్ (32)లు కమలాపురం గ్రామ శివారులోని పుల్లంశెట్టి శ్యామ్‌కుమార్ వ్యవసాయ భూమిలోని పాకలో నెల రోజులుగా కలిసి ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. అయితే గత వారం రోజులుగా తాటి శేషుకుమార్.. కొప్పుల నర్సింగరావు భార్య లక్ష్మితో అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషయంపై నర్సింగరావు, లక్ష్మి పలుమార్లు అతడిని పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించినప్పటికీ అతను వినకుండా అదే విధంగా ప్రవర్తించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో 12.08.2026 రాత్రి 10 గంటల సమయంలో శేషుకుమార్ మరోసారి నర్సింగరావుతో గొడవకు దిగాడు. తన భార్య లక్ష్మిని తన వద్దకు పంపాలని, తన దగ్గర పడుకోబెట్టాలని, భార్యలను మార్చుకుందామని అసభ్యకరంగా మాట్లాడినట్లు పోలీసుల ప్రకటనలో పేర్కొన్నారు/ శేషుకుమార్ చేష్టలతో విసిగిపోయిన నర్సింగరావు, అతని భార్య లక్ష్మి.. శేషుకుమార్ మంచంపై పడుకుని ఉన్న సమయంలో గొడ్డలితో అతనిపై దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. హత్య అనంతరం 13.08.2026 సాయంత్రం నిందితులు హన్మకొండకు వెళ్లేందుకు కమలాపురం గ్రామ శివారులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద బస్సు కోసం వేచి ఉండగా, అందిన సమాచారం మేరకు ఏటూరు నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. సూర్య ప్రకాష్, మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి తమ సిబ్బందితో కలిసి వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, హత్య సమయంలో కొప్పుల నర్సింగరావు ధరించిన అంగీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం ములుగు కోర్టులో హాజరు పరుస్తున్నట్లు పోలీసుల ప్రకటనలో తెలిపారు. హత్య కేసును త్వరితగతిన ఛేదించిన ఏటూరునాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. సూర్య ప్రకాష్, మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి, వారి సిబ్బందిని ములుగు జిల్లా పోలీసులు అభినందించారు.

# ఉప ముఖ్యమంత్రి సతీమణి పై సీపీఎం నాయకుల ఆరోపణలు తగదు

- నిరాధార ఆరోపణలు చేసిన వారు తక్షణమే క్షమాపణలు చెప్పాలి
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు

**బోనకల్,ఆగస్టు14, (డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్కపై సిపిఎం నాయకులు వ్యక్తిగత విమర్శలు,ఆరోపణలు రాజకీయ దుష్ప్రచారాన్ని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామనీ కర్నాటి రామకోటేశ్వరరావు అన్నారు, బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కర్నాటి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సేవలో నిస్వార్థంగా ముందుకు సాగుతూ,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి చేదోడు వాదోడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను,అభిమానులను కుటుంబ సభ్యుల్లా ఆప్యాయంగా ఆదరిస్తున్న మల్లు నందిని విక్రమార్క పై సీపీఎం పార్టీ నాయకులు ఇలాంటి ఆరోపణలు చేయడం బాధాకరమనీ బిల్లుల విషయంలో మల్లు నందిని విక్రమార్క కమిషన్లు తీసుకుంటున్నారంటూ ఒక మహిళ సోషల్ మీడియాలో చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని మేము స్పష్టం చేస్తున్నామనీ అన్నారు,ఆధారాలు లేకుండా ఒక మహిళా ప్రజా ప్రతినిధి కుటుంబ సభ్యురాలి ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమైన చర్య ఆరోపణలకు ఆధారాలు ఉంటే సంబంధిత అధికారిక వేదికల ముందు ఉంచాలనీ అన్నారు.భట్టి విక్రమార్క ప్రజాదరణను,ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయంగా ఎదుర్కోలేని కొందరు వ్యక్తిగత ఆరోపణలు,అసత్య ప్రచారాలను ఆయుధాలుగా ఉపయోగించుకుంటున్నారు.భట్టి విక్రమార్క నాయకత్వాన్ని,ఆయన కుటుంబ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో జరుగుతున్న ఈ రాజకీయ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు,రాష్ట్రంలో మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.మల్లు నందిని సేవా భావాన్ని,కార్యకర్తల పట్ల ఆమె చూపించే ఆప్యాయతను దగ్గరగా చూసిన మేము, ఆమెపై జరుగుతున్న ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ అన్నారు.ఇకనైనా మల్లు నందినిపై నిరాధార ఆరోపణలు,అసత్య ప్రచారాలు మానుకోవాలని కోరుతున్నాము.నిజాలు,ఆధారాలు ఉంటే ప్రజల ముందుంచాలి;లేనిపక్షంలో వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే ఆరోపణలకు దూరంగా ఉండాలి.ఈ సమావేశంలో సర్పంచులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, క్లస్ట ఇన్చార్జిలు ఎర్రంశెట్టి సుబ్బారావు,కందుల పాపారావు,మాజీ జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, గాంధీ పదం నాయకులు పి కోటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నాయకులు జనప్రియ కుమార్,రాకేష్,మురళి తదితరులు పాల్గొన్నారు.




# భక్తుల కోసం మిథిలా ప్రాంగణంలో ప్రత్యేక సమాచార కేంద్రం ప్రారంభం

- స్వామి వారిని దర్శించుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే
- రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం





భద్రాచలం, ఆగస్టు 14 ( డిడి9 వార్త ) భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మిథిలా ప్రాంగణం వద్ద ప్రత్యేక సమాచార కేంద్రాన్ని ఆలయ ఈవో శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా ఆలయానికి సంబంధించిన దర్శన వేళలు, సేవలు, కార్యక్రమాలు, భక్తులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై పూర్తి సమాచారాన్ని అందించనున్నారు. రాబోయే రోజుల్లో ఇదే సమాచార కేంద్రం వద్ద స్వామివారి వివిధ సేవలకు సంబంధించిన టికెట్లను విక్రయించేలా చర్యలు చేపడుతున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. దర్శనానికి వచ్చే భక్తులు సమాచార కేంద్రాన్ని సంప్రదించి తమకు అవసరమైన వివరాలను తెలుసుకోవడంతో పాటు స్వామివారి వివిధ కార్యక్రమాలు, సేవల్లో పాల్గొనేలా అధికారులు చొరవ తీసుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సమాచారాన్ని ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**

ఏపీలోని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష శ్రీ సీతారామచంద్రస్వామివారిని శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమెకు ఆలయ అధికారులు వేద ఆశీర్వచనం అందజేయడంతో పాటు తీర్థ ప్రసాదాలను ఇచ్చారు.

**రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. విశ్వక్సేనార్చనన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం ను వైదిక బృందం నిర్వహించారు.

# నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, ఆధునిక సాంకేతికతతో వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- వ్యవసాయ విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై ప్రాక్టికల్ అవగాహన కల్పించాలి
- పరిశోధన ఫలితాలను రైతులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలి
- మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పాలిటెక్నిక్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**మధిర,ఆగస్టు 14,(డీడీ9 వార్త:**

మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం సేవలు రైతులకు మరింత చేరువ చేసి నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టి పంటల్లో అధిక దిగుబడులే లక్ష్యంగా పరిశోధనలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మధిర పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ పరిశోధన కేంద్రం వ్యవసాయ పాలిటెక్నిక్ ను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. పరిశోధన కేంద్రంలో కొనసాగుతున్న పరిశోధనలు, ఎల్నినో ప్రభావంకు అనుకూలమైన విత్తనాల సరఫరా, విత్తనోత్పత్తి, పంటల సాగు, మౌళిక వసతులు, సిబ్బంది వివరాలు, వ్యవసాయ పాలిటెక్నిక్‌లో అందిస్తున్న కోర్సులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం అధికారులు కలెక్టర్‌కు కేంద్రం ఏర్పాటు, ప్రధాన లక్ష్యాలు, ఇప్పటివరకు చేపట్టిన పరిశోధన కార్యకలాపాలు, వివిధ పంటలలో అభివృద్ధి చేసిన సాంకేతికతలు, విత్తనోత్పత్తి తదితర అంశాలను వివరించారు. మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రారంభం తర్వాత జొన్న, పప్పుధాన్యాలు, ప్రస్తుతం పెసర, మినుము పంటలపై ప్రధానంగా పరిశోధనలు, విత్తనోత్పత్తి కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు శాస్త్రవేత్తలు కలెక్టర్ కు వివరించారు. కేంద్రంలో పెసర, మినుము, కంది, జొన్న, వరి తదితర పంటల్లో పరిశోధనలు, నాణ్యమైన బ్రీడర్, ఫౌండేషన్ విత్తనాల ఉత్పత్తి చేపడుతున్నట్లు తెలిపారు. తర్వాత వ్యవసాయ క్షేత్రంలో 2026–27 సంవత్సరానికి వివిధ పంటలకు సంబంధించి అందుబాటులో ఉన్న విత్తన నిల్వలు, ఉత్పత్తి లక్ష్యాలను పరిశీలించి, కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పెసర, మినుము పంటల్లో అధిక దిగుబడులు, తెగుళ్లు, పురుగులను తట్టుకునే రకాలను అభివృద్ధి చేయడం, వరి మాగాణి పరిస్థితుల్లో పప్పుధాన్యాల సాగుపై పరిశోధనలు చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని తెలిపారు. మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం ద్వారా అభివృద్ధి చేసిన MGG-385 (మధిర పెసర-01), MGG-389 (మధిర పెసర-389), MBG-1070 (మధిర మినుము-01), MBG-1080 (మధిర మినుము-1080) వంటి రకాల వివరాలను, పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేస్తున్న కొత్త వంగడాలు, సాగు పద్ధతులు, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే విధానాలు, పంటల ఉత్పాదకత పెంపునకు చేపడుతున్న ప్రయోగాలను రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిశోధన ఫలితాలు ప్రయోగశాలలు, పరిశోధన కేంద్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. నాణ్యమైన విత్తనోత్పత్తికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులకు అవసరమైన సమయంలో విత్తనాలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పప్పుధాన్యాల సాగు విస్తరణకు అనువైన సాంకేతికతలు, అధిక దిగుబడినిచ్చే రకాలు, పంటల మార్పిడి విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మధిర వ్యవసాయ పాలిటెక్నిక్‌ను కలెక్టర్ సందర్శించారు. కళాశాలలో అందిస్తున్న అగ్రికల్చర్ డిప్లొమా కోర్సు, విద్యార్థుల ప్రవేశాలు, బోధనా సిబ్బంది, ప్రాక్టికల్ శిక్షణ, విద్యార్థులకు అందుతున్న ఇతర సౌకర్యాలను పరిశీలించారు. వ్యవసాయ పాలిటెక్నిక్‌లో విద్యార్థులకు పంటల సాగు, వ్యవసాయ సాంకేతికత, యాంత్రీకరణ, ఉద్యానవనం తదితర అంశాల్లో ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. వ్యవసాయ విద్యార్థులకు తరగతి గది బోధనతో పాటు క్షేత్రస్థాయి అనుభవం కల్పించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సూక్ష్మ సేద్యం, విత్తనోత్పత్తి, పంటల సంరక్షణ, మార్కెటింగ్, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కె. రుక్మిణి దేవి, మధిర తహసీల్దారు రాంబాబు, వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, శాస్త్రవేత్తలు,అధ్యాపకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ డివిజన్‌లో నేరాల నియంత్రణకు పటిష్ఠ వ్యూహం..

## రాజీ లేదన్న పోలీస్ కమిషనర్





నిజామాబాద్ (ఆగస్ట్ 14 డీడీ 9వార్త): ఆర్మూర్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశించారు. గురువారం నందిపేట్ పోలీస్ స్టేషన్‌లో ఆర్మూర్ డివిజన్ పోలీస్ అధికారులతో పెండింగ్ కేసుల పురోగతి, నేరాల నియంత్రణ, శాంతిభద్రతలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్మూర్ ఏసీపీ, సీఐలు, ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక దాడులు కొనసాగించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పీడీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు తక్షణ సహాయం అందించాలని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అసత్య, రెచ్చగొట్టే ప్రచారాలపై నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్మూర్ డివిజన్‌లో నమోదైన హత్య, హత్యాయత్నం, చోరీలు, మహిళలపై నేరాలు, సైబర్ మోసాలు, డ్రగ్స్, గంజాయి, పేకాట, గుట్కా తదితర కేసులపై సమీక్షించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులు, బెయిల్‌పై విడుదలైన నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, రాత్రి పహారాను బలోపేతం చేసి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, షీ టీమ్స్, ఈగల్ టీమ్స్, చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. పేకాట, గుట్కా, ఇసుక, ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదకర ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్లకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించాలని సూచించారు. అనుసంధాన రహదారుల వద్ద అవసరమైన చోట్ల వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని, రహదారి నిర్మాణ లోపాలు ఉంటే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ముగ్గురు ప్రయాణించడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రతిరోజూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డయల్ 112 సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, రాబోయే పండుగల నేపథ్యంలో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనాల తనిఖీలను నిరంతరం నిర్వహిస్తూ సిబ్బంది అలసత్వం ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిశుభ్రత, సిబ్బంది క్రమశిక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. సీసీ కెమెరాల వినియోగాన్ని విస్తరించి సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, సీసీఆర్‌బీ ఏసీపీ గురునాయుడు, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆర్. అంజయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సీఐలు, ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు, ఐటీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్ఫూర్తిని చాటిన తిరంగా ర్యాలీ





నిజామాబాద్ (ఆగస్ట్ 14 డీడీ 9వార్త):

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలో శుక్రవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆర్ ఆర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు సాగిన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, నిజామాబాద్ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, బీజేపీ నాయకులు, యువత, విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించడంతో నగరంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ దేశ ఐక్యత, ప్రజల మధ్య సోదరభావం మరింత బలపడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. జాతీయ పండుగలు ప్రజల్లో దేశం పట్ల గౌరవాన్ని పెంచడంతో పాటు సమాజం పట్ల బాధ్యతను గుర్తుచేస్తాయని పేర్కొన్నారు. యువత దేశ చరిత్రను తెలుసుకుని అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటం, త్యాగాల గురించి నేటి తరం తెలుసుకోవాలని అన్నారు. దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ సమాజంలో ఐక్యతను కాపాడుకోవాలని సూచించారు. దేశ భద్రత, సమగ్రతకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పేర్కొన్నారు. పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ జాతీయ పండుగల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలు ప్రజల్లో దేశాభిమానాన్ని మరింత పెంచుతాయని అన్నారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములై, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు ముందుకు రావాలని సూచించారు. జాతీయ జెండాకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు దేశభక్తి నినాదాలతో గాంధీ చౌక్ వరకు ముందుకు సాగారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఉత్సాహభరితంగా కొనసాగింది. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు, జిల్లా పదాధికారులు, మండల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోచారం చొరవతో అభివృద్ధి పరుగులు..






- **రూ.1.95 కోట్లతో పనులకు శ్రీకారం**
- **అభివృద్ధికి ఆదర్శం పోచారం.. గ్రామీణ మౌలిక వసతులకు పెద్దపీట**

కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 14(డిడి9 వార్త):

అభివృద్ధి అంటేనే పోచారం.. పోచారం అంటేనే అభివృద్ధి అన్నట్టుగా బాన్సువాడ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజలకు, రైతులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.చందూర్ మండలంలోని మేడిపల్లి తండా, లక్ష్మీసాగర్ తండా గ్రామాల్లో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. మొత్తం రూ.1.95 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.

### రూ.25 లక్షలతో పంచాయతీ భవనం

మేడిపల్లి తండాలో రూ.25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో గ్రామ పాలనకు అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపడి, ప్రజలకు పంచాయతీ సేవలు మరింత సౌకర్యవంతంగా అందనున్నాయి.గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### రూ.1.70 కోట్లతో రహదారి పనులు

మేడిపల్లి తండా, లక్ష్మీసాగర్ తండాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది.మేడిపల్లి తండా నుంచి లక్ష్మీసాగర్ తండా వరకు ఎస్డీఎఫ్ నిధులతో రూ.ఒక్క కోటి వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును, లక్ష్మీసాగర్ తండా నుంచి వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే మార్గంలో ఎస్డీఎఫ్ నిధులతో రూ.70 లక్షల వ్యయంతో నిర్మించిన మెటల్ రోడ్డు, లో లెవెల్ వంతెనను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రహదారులు, వంతెన అందుబాటులోకి రావడంతో రైతులు పంట పొలాలకు సులభంగా చేరుకోవడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు రవాణా సౌకర్యం మెరుగుపడనుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలు, రైతుల అవసరాలకు అనుగుణంగా రహదారి సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్ని ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా, మేడిపల్లి తండా సర్పంచ్ శ్రావణి రవి, చందూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు.. ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ



నిజామాబాద్ (ఆగస్ట్ 14 డీడీ 9వార్త):

నిజామాబాద్‌లో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను ఇన్‌చార్జ్ కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పరిశీలించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేదిక, బారికేడింగ్, అతిథుల కూర్చునే ఏర్పాట్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, ప్రముఖులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగేలా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. వేదిక, పరిసర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆగస్టు 15న జరిగే కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను నిర్ణీత సమయానికి పూర్తి చేసి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇన్‌చార్జ్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఏఆర్ ఏసీపీ శ్రీరాములు, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సీఐలు, ఆర్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీపై మేరు సంఘం హర్షం




నిజామాబాద్ (ఆగస్ట్ 14 డీడీ 9వార్త):

బీసీ మహిళలకు ప్రభుత్వం అందించనున్న కుట్టు మిషన్ల పథకంలో మేరు కులస్తులకు అధిక ప్రాధాన్యం కల్పించేలా మార్గదర్శకాలు విడుదల కావడం పట్ల నిజామాబాద్ జిల్లా మేరు సంఘం హర్షం వ్యక్తం చేసింది. నియోజకవర్గానికి 1000 కుట్టు మిషన్లు అందించనున్న నేపథ్యంలో మేరు మహిళలకు ఎక్కువ సంఖ్యలో ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. మేరు కులస్తుల జీవనోపాధికి కుట్టు వృత్తి ప్రధాన ఆధారంగా ఉందని గుర్తుచేస్తూ, తమకు ప్రాధాన్యం కల్పించాలని సంఘం ప్రతినిధులు పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను కలిసి వినతులు అందించారు. ఈ అంశంపై ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినందున న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మేరు కులస్తులకు పథకంలో అధిక ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్గదర్శకాలు జారీ చేయడం పట్ల జిల్లా మేరు సంఘం ఉపాధ్యక్షుడు కొట్టూర్ చంద్రకాంత్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయానికి సహకరించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కుట్టు మిషన్ కోసం అర్హులైన మేరు కులస్తులు సెప్టెంబర్ 15లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, టైలర్ శిక్షణ ధ్రువీకరణ పత్రం ఉంటే దాని ప్రతిని, ఫొటోను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు లేని వారు ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అర్హులు టీజీబీసీ బీఎంఎంఎస్ పోర్టల్‌లో దరఖాస్తు నమోదు చేసి, దాని ముద్రిత ప్రతితో పాటు అవసరమైన ధ్రువపత్రాల నకళ్లను బీసీ సంక్షేమ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు దర్శనం దేవేందర్, మేరు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొట్టూర్ చంద్రకాంత్, సంఘ నాయకులు మంతెన దశరథ్, ఎన్ను పండరి, విప్లవ కుమారి, అరుణ్ చంద్, దీకొండ లక్ష్మణ్, మాకుల్లా శ్రీనివాస్, కాప్లె రవి తదితరులు పాల్గొని కార్యక్రమ వివరాలు వెల్లడించగా, పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిచ్కుంద ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ.. సిబ్బందిపై సీరియస్

- **సమయానికి విధులకు రాకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం**
- **హాజరు పట్టికను పరిశీలించిన తోట లక్ష్మీకాంతరావు**
- **సిబ్బంది నిర్లక్ష్యంపై కలెక్టర్ కు ఫిర్యాదు**



కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 14(డిడి9 వార్త):

బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది విధుల నిర్వహణపై జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే.. సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలు అందాల్సిన సమయంలో కొందరు సిబ్బంది విధులకు హాజరుకాకపోవడంపై ఎమ్మెల్యే ఆరా తీశారు.హాజరు పట్టికను స్వయంగా పరిశీలించి సిబ్బంది హాజరు పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వర్తించడంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.ప్రజల వైద్య సేవల విషయంలో రాజీ లేదు అని ఎమ్మెల్యే తేల్చిచెప్పారు. ఆసుపత్రికి వచ్చే పేద, సామాన్య ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. విధులకు సమయానికి హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అంశాన్ని ఎమ్మెల్యే కామారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా పర్యవేక్షణ పెంచాలని కోరారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది హాజరు, సమయపాలన, వైద్య సేవల నాణ్యతపై ఇకపై మరింత కఠినంగా పర్యవేక్షణ ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## ప్రతి నెల సివిల్ రైట్స్ డే నిర్వహించాలి

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ బాధితులకు సకాలంలో పరిహారం అందించాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 14(డిడి9 వార్త):**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అట్రాసిటీస్ కేసుల నమోదు, దర్యాప్తు, బాధితులకు అందుతున్న పరిహారం తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల సివిల్ రైట్స్ డే నిర్వహించి ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు వారి హక్కులపై అవగాహన కల్పించాలని సూచించారు.వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, ఇతర సహాయాలను ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చూడాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై.గిరి,డిప్యూటీ కలెక్టర్ రవి తేజ,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్,బాన్సువాడ,ఎల్లారెడ్డి డీఎస్పీలు, డీఎస్పీ డీసీఆర్‌బీ కామారెడ్డి, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి పి. వెంకటేష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ అధికార, అనధికార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 14(డిడి9 వార్త):**

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆగస్టు 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఆగస్టు 15న ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం,అభివృద్ధి సలహాదారు వి.హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించడంతో పాటు జిల్లా ప్రజలను ఉద్దేశించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించనున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, జిల్లాలో సాధించిన పురోగతిని ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలుపై సాధించిన పురోగతిని సమగ్రంగా వివరించేలా ముఖ్య అతిథి ప్రసంగ నివేదికను కూడా సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.వేడుకల్లో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు, విద్యార్థులు, యువత, జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**బాన్సువాడ, ఆగస్టు 14(డిడి9 వార్త):**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీర్కూర్ మండల కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు.జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి కామప్ప చౌరస్తా వరకు విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.బాలికల రక్షణ, విద్యకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరాన్ని వివరించడంతో పాటు జాతీయ జెండా త్రివర్ణ పతాకం విశిష్టత, దేశభక్తి, జాతీయ సమైక్యత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సర్పంచ్ అరిగే ధర్మతేజ, ఐసీడీఎస్ సీడీపీవో సంధ్య, సూపర్‌వైజర్ సుమలత, మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధి తులసి, ఎంఈవో వెంకన్న, పంచాయతీ కార్యదర్శి గంగారాం, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా తీరంలో అక్రమ ఇసుక రవాణాపై నిరంతర నిఘా : ఎస్ఐ రాజశేఖర్

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 14(డీడీ9 వార్త) :**

నిబంధనలకు విరుద్ధంగా మంజీరా నది నుంచి ఇసుకను తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని బోధన్ రూరల్ ఎస్ఐ రాజశేఖర్ స్పష్టం చేశారు. సాలూర మండలంలో అక్రమ ఇసుక తరలింపుపై చేపట్టిన తనిఖీల వివరాలను ఆయన శుక్రవారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. సాలూర మండలం తగ్గెల్లి గ్రామంలో మంజీరా నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకుని రవాణాకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మందర్న గ్రామంలోని మంజీరా నది పరివాహక ప్రాంతంలో దాడులు నిర్వహించి ఒక ట్రాక్టర్, రెండు టాటా ఏసీ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక దందాకు పాల్పడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని ఎస్ఐ రాజశేఖర్ తమ ప్రకటనలో వెల్లడించారు.

# మహిళా వ్యాపారవేత్తలు ఇంక్యుబేటర్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- **వ్యాపారాల అభివృద్ధికి సాంకేతిక, మార్కెటింగ్, ఆర్థిక సహకారం: డీఆర్డీవో దామోదర్ రెడ్డి**




**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 14(డిడి9 వార్త):**

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా వ్యాపారవేత్తలు ఇంక్యుబేటర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను మరింత విస్తరించుకోవాలని డీఆర్డీవో దామోదర్ రెడ్డి సూచించారు. మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాలకు సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు, మార్గదర్శకత్వం, మార్కెటింగ్, ఆర్థిక సహకారం అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.డే - ఎన్ఆర్ఎల్ఎమ్ - ఎస్ఈఆర్పీ ఆధ్వర్యంలో మహిళల నేతృత్వంలో కొనసాగుతున్న వ్యాపారాలను బలోపేతం చేయడంతో పాటు అభివృద్ధి సామర్థ్యం ఉన్న వ్యాపారాలను గుర్తించి అవసరమైన సహకారం అందించేందుకు శుక్రవారం జిల్లా స్థాయిలో ఇంక్యుబేటర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను చిన్న స్థాయికే పరిమితం చేయకుండా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విస్తరించుకోవాలని సూచించారు.ఉత్పత్తుల నాణ్యత పెంపు, సాంకేతికత వినియోగం, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, మార్కెట్ అనుసంధానం, ఆర్థిక వనరుల సమీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

**ఛాలెంజ్ ఫండ్‌ను వినియోగించుకోవాలి**

ఇంక్యుబేటర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఛాలెంజ్ ఫండ్‌పై మహిళా వ్యాపారవేత్తలకు అవగాహన కల్పించారు.అర్హత కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వ్యాపారాలను విస్తరించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హులైన మహిళలను గుర్తించడం నుంచి దరఖాస్తు ప్రక్రియ, తదుపరి దశల్లో మార్గదర్శకత్వం అందించడం వరకు క్షేత్రస్థాయి సిబ్బంది చురుకైన పాత్ర పోషించాలని అధికారులు ఆదేశించారు.

**బ్యాంకులతో సమన్వయం**

మహిళా వ్యాపారవేత్తలకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమన్వయం చేయాలని సూచించారు. వ్యాపార విస్తరణకు లభించే ఆర్థిక వనరులను సక్రమంగా వినియోగించుకునేలా మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంక్యుబేటర్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, మెంటరింగ్, ఆర్థిక సదుపాయాలు, మార్కెట్ అవకాశాలను అనుసంధానం చేయడం ద్వారా మహిళా వ్యాపారాలను స్థిరమైన, లాభదాయకమైన వ్యాపారాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందని తెలిపారు.

**మండల స్థాయి సిబ్బంది కీలక పాత్ర**

జిల్లాలోని అన్ని మండలాల్లో అర్హత కలిగిన మహిళా వ్యాపారవేత్తలను గుర్తించి, కార్యక్రమం ద్వారా లభించే అవకాశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు గ్రామీణ ప్రాంతాల్లో మహిళా వ్యాపారవేత్తలను గుర్తించి వారి వ్యాపార స్వభావం, అభివృద్ధి అవకాశాలు, అవసరాలను తెలుసుకుని తగిన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ప్రస్తుతం విజయవంతంగా కొనసాగుతున్న మహిళా వ్యాపారాలను గుర్తించి వాటిని ఇతర మహిళలకు ఆదర్శంగా పరిచయం చేయడం ద్వారా మరింత మంది మహిళలను వ్యాపార రంగంలోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు.

**అధికారులు, మహిళా వ్యాపారవేత్తల పాల్గొనడం**

కార్యక్రమంలో డీఆర్డీవో దామోదర్ రెడ్డి, ఏడీఆర్డీవో విజయలక్ష్మి , డీపీఎం సాయిలు, బీఐటీఎస్ పిలానీ సంస్థ మేనేజర్ వినోద్ కుమార్, జిల్లా ఇన్‌చార్జ్ శివకుమార్, ఏపీఎం రాజేందర్‌తో పాటు అన్ని మండలాల ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మహిళా వ్యాపారవేత్తలు, ఎస్ఈఆర్పీ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.బీఐటీఎస్ పిలానీ ప్రతినిధులు ఇంక్యుబేటర్ కార్యక్రమం ద్వారా అందించే మార్గదర్శకత్వం, వ్యాపార అభివృద్ధి అవకాశాలు, మహిళా వ్యాపారవేత్తలకు అందుబాటులో ఉండే సహకారంపై అవగాహన కల్పించారు.మహిళలు స్వయం సహాయక సంఘాల పరిధిలో నిర్వహిస్తున్న ఆర్థిక కార్యకలాపాలను స్థిరమైన వ్యాపారాలుగా అభివృద్ధి చేసుకుని కుటుంబ ఆదాయాన్ని పెంచడంతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని అధికారులు ఆకాంక్షించారు.జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి మహిళా వ్యాపారవేత్తకు ఇంక్యుబేటర్ కార్యక్రమం ద్వారా లభించే అవకాశాలు చేరేలా ఎస్ఈఆర్పీ సిబ్బంది, బ్యాంకులు, ఇంక్యుబేటర్ భాగస్వామ్య సంస్థలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

### ఆగస్టు 17 నుంచి ప్రారంభం.. మండల కేంద్రాల్లోనే సమస్యల పరిష్కారం

**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 14(డిడి9 వార్త):**



ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.ఆగస్టు 17వ తేదీ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, ఆయా మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని పేర్కొన్నారు.ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను నమోదు చేయడంతో పాటు, దరఖాస్తుదారులకు పారదర్శకంగా సమాచారం అందించాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలను నిర్దేశిత సమయంలో పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా మండల స్థాయి ప్రజావాణిని సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి మండల స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించి, ప్రభుత్వ యంత్రాంగం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై.గిరి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి పక్కా ప్రణాళిక

### బోధన్ ఆర్డీవో విజయ కుమారి

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 14(డీడీ9 వార్త) :**



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఎఫ్ఎస్సీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందడుగు వేయాలని బోధన్ రెవెన్యూ డివిజనల్ అధికారి విజయ కుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం బోధన్ అర్బన్ పరిధిలోని ఎఫ్ఎస్సీ రేషన్ షాప్ డీలర్లతో, బోధన్ తహసీల్దార్ విట్టల్ సమక్షంలో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నేడు నిజామాబాద్‌లోని భూంరెడ్డి కన్వెన్షన్‌లో అత్యంత వైభవంగా జరగనున్న ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి అర్హులైన లబ్ధిదారులను సురక్షితంగా, సమయానికి తీసుకువెళ్లేందుకు అవసరమైన మార్గదర్శకాలను ఈ సందర్భంగా జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిజామాబాద్‌లోని సమావేశ ప్రాంగణానికి తీసుకురావాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి యంత్రాంగానిదేనని స్పష్టం చేశారు. జీపీవోల సమక్షంలో, ఆర్ఐలు, తహసీల్దార్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ తరలింపు ప్రక్రియ సాగాలని ఆదేశించారు. సర్పంచులు, రేషన్ షాప్ డీలర్లు పూర్తి సమన్వయంతో వ్యవహరిస్తూ గ్రామాలు, వార్డుల వారీగా లబ్ధిదారులను సమీకరించి వాహనాల్లో క్షేమంగా ప్రాంగణానికి చేర్చేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రవాణా ఏర్పాట్లతో పాటు లబ్ధిదారులకు మార్గమధ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్

- **ఒకేరోజు 10 ఎకరాల్లో మొక్కలు నాటిన ముగ్గురు రైతులు**

డిడి9 వార్త గుడిహత్నూర్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో 200 ఎకరాల్లో చేపట్టిన ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్లో భాగంగా గుడిహత్నూర్ మండలంలో 10 ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి. సందీప్ కుమార్ ఆదేశాల మేరకు మండల ఉద్యాన శాఖ విస్తరణ అధికారి ఆడేపు శేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ముగ్గురు రైతుల తోటల్లో ఒకేరోజు 10 ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటడం విశేషంగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి శృతి హాజరయ్యారు. స్థానిక ఆయిల్‌పామ్ అధికారి శ్రీకర్తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

**రైతులకు నాలుగు రకాల రాయితీలు**



ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు రైతులకు ప్రభుత్వం పలు రకాల రాయితీలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొక్కలకు 90 శాతం రాయితీ, మొక్కలు నాటిన రైతులకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి రూ.4,200 చొప్పున నిర్వహణ రాయితీ అందిస్తారని వివరించారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీ, గుంతలు తవ్వడం, మొక్కలకు నీరు అందించడం వంటి పనులకు ఉపాధి హామీ పథకం ద్వారా సహాయం అందుతుందని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు మండల ఉద్యాన శాఖ విస్తరణ అధికారి ఆడేపు శేఖర్ – 9951777993ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# జలసంరక్షణతో భవిష్యత్ తరాలకు నీటి భద్రత

**నిజామాబాద్ ఆగస్ట్ 14 (డీడీ 9వార్త):**

కమ్మర్‌పల్లి మండలం హసకొత్తూరు గ్రామంలో జలసంరక్షణ, వర్షపు నీటి నిల్వ, ఇందిరమ్మ ఇండ్ల అంశాలపై గ్రామ సర్పంచ్ నలిమేళ రేవతి గంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాల పెంపుదల కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ రేవతి గంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని, దీనివల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాల మట్టం పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ వృథాను అరికట్టాలని ప్రజలకు సూచించారు. రైతులు తమ వ్యవసాయ పొలాల్లో వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఊట గుంటలు, సామూహిక ఊట గుంటలు నిర్మించాలని తెలిపారు. అలాగే బోరుబావుల వద్ద భూగర్భ జలాల పునరుద్ధరణకు అవసరమైన నిర్మాణాలు ఏర్పాటు చేయడం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకించవచ్చని వివరించారు. ఈ నిర్మాణాలకు అయ్యే ఖర్చును ప్రభుత్వం ద్వారా పొందే అవకాశం ఉందని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు. వర్షపు నీటిని సమర్థవంతంగా నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను సంరక్షించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్, నీటిపారుదల శాఖ శశిధర్, ఏపీవో విద్యానంద్, వార్డు సభ్యులు కనుక నరసయ్య, సామా నవీన్, కుందేటి శ్రీనివాస్, కల్లెడ కాశవ్వ, కల్లెడ రాణి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల శ్రీకాంత్, టీఏ మంజులారాణి, ఏఎన్ఎం మమత, సీసీ అలేఖ్య, వీణ, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఫ్ఏ హరీష్, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నమూనా ఎన్నికలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 14(డీడీ9 వార్త) :**





విద్యార్థులకు చిన్నతనం నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల నిర్వహణ విధానంపై అవగాహన కల్పించే లక్ష్యంతో సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నమూనా ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యక్ష ఎన్నికల విధానంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో పాఠశాల విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రధాన బాలుర నాయకుడు, ప్రధాన బాలిక నాయకురాలు, సాంస్కృతిక కార్యదర్శి, క్రీడల కార్యదర్శి పదవులకు హోరాహోరీగా పోటీ జరిగింది. స్వల్ప ఓట్ల తేడాతో ప్రత్యర్థులపై విజయం సాధించి ప్రధాన బాలుర నాయకుడిగా గోనే ఓంకార్, ప్రధాన బాలిక నాయకురాలిగా సల్లేవార్ లిఖిత, సాంస్కృతిక కార్యదర్శిగా ముత్యాల అక్షయ, క్రీడల కార్యదర్శిగా వంకాయల అవినాష్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియకు ముఖ్య నిర్వహణాధికారిగా ఉపాధ్యాయురాలు రాజీ మంజూష వ్యవహరించగా, ఇతర ఉపాధ్యాయులు ఎన్నికల పర్యవేక్షకులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రత్యక్ష ఎన్నికల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత ప్రవర్తన మరియు ప్రజాస్వామ్య పద్ధతులపై పరిపూర్ణ అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, శోభారాణి, సంగీత్ రావు, సుధారాణి, సంతోష్ యాదవ్, విజయలక్ష్మి , జ్యోత్స్న, లక్ష్మి , గంధం సాయిలు, రాజ్ కుమార్, అబ్బయ్య, విరల్ కాబట్టి, అంజన, సునిత, హనుమాండ్లు తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.

# 100 మీటర్ల జాతీయ జెండాతో 'హర్ ఘర్ తిరంగా' ప్రదర్శన

## బోధన్ లో బిజెపి ఆధ్వర్యంలో యాత్ర

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 14(డీడీ9 వార్త) :**




భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 'హర్ ఘర్ తిరంగా' యాత్రను ఘనంగా నిర్వహించారు. దేశ ఐక్యత, సమగ్రతలను చాటేలా 100 మీటర్ల భారీ జాతీయ జెండాతో పట్టణ పురవీధుల్లో నిర్వహించిన ఈ ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి బోధన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వడ్డీ మోహన్ రెడ్డి మాట్లాడారు. ఎందరో మహానుభావులు, త్యాగధనుల పోరాటాల ఫలితంగానే నేడు దేశప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలుగుతున్నారని పేర్కొన్నారు. నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. దేశ రక్షణలో, ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై భారత కీర్తిప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ పిలుపు మేరకు ఆగస్టు 15న ప్రతీ భారతీయుడు తమ ఇళ్లపై గర్వంగా జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగలా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపికిషన్, మాజీ అధ్యక్షుడు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు రంగారావు, గొడుగు ధర్మపురి, గుంత గంగాధర్, రాజులదేవి పవన్ కుమార్, హన్మండ్లు చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపూర్ అరవింద్, కార్యదర్శి దేవకాటే శివరాజ్, బిజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్, పార్టీ నాయకులు పప్పుల వేణు, శ్రీకాంత్, దుర్గా ప్రసాద్, గడ్డం శ్రీనివాస్, మహేష్, కస్ప లింగం, అనిల్, పడాల శ్రీను, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల రక్షణకు చట్టం తీసుకురావాలి

## బోధన్‌లో 'గీతన్నాల చైతన్య యాత్ర'

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 14(డీడీ9 వార్త) :**

కల్లుగీత కార్మికుల హక్కుల రక్షణకు, కులవృత్తుల మనుగడకు సమ్మిళిత పోరాటాలే శరణ్యమని కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. 'అమరుల యాదిలో గీతన్నాల చైతన్య యాత్ర' శుక్రవారం బోధన్‌కు చేరగా కార్మికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం లాభాపేక్షతో మద్యపానాన్ని ప్రోత్సహిస్తూ, కల్లుగీత కార్మికులను ఉపాధికి దూరం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే తన విధానాలను మార్చుకుని చేతివృత్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పోరాట అమరులను స్మరిస్తూ సాగుతున్న ఈ యాత్ర ద్వారా గీత కార్మికుల్లో చైతన్యం నింపుతున్నామన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పాలని, బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ప్రమాదంలో మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు రూ. 10



లక్షల నష్టపరిహారం తక్షణమే ఇవ్వాలన్నారు. టీఎఫ్‌టీ సొసైటీలు, లైసెన్సులను పునరుద్ధరించి, కార్మికులకు రుణసదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈత చెట్ల పెంపకానికి సొసైటీలకు 10 ఎకరాలు, టీఎఫ్‌టీకి 5 ఎకరాల చొప్పున స్థలాలు కేటాయించాలని, కల్లును మత్తు పానీయాల జాబితా నుంచి తొలగించి సమగ్ర రక్షణ చట్టం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష, సీఐటీయూ, ప్రజాసంఘాల నేతలు విస్తృతంగా పాల్గొని మద్దతు తెలిపారు.

# సాలూర చెక్‌పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 14(డీడీ9 వార్త) :**

స్వాతంత్ర్య దినోత్సవ జాతీయ పండుగను జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసింది. బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాలూర చెక్‌పోస్ట్ వద్ద బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్ఐ రాజశేఖర్ నేతృత్వంలో శుక్రవారం పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించారు. చెక్‌పోస్ట్ మార్గంలో రాకపోకలు సాగించే ప్రైవేటు, సరుకు రవాణా వాహనాలను ఆపి లోతుగా పరిశీలించారు. అనుమా



నాస్పద వస్తువులు, వ్యక్తులపై నిఘా పెంచుతూ ముందస్తు రక్షణ చర్యలను సమీక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగేలా చూసేందుకు పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రయాణికులు తనిఖీల సమయంలో సిబ్బందికి సహకరించి, వాహన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే యత్నాలను అడ్డుకట్ట వేసేందుకు నిరంతర పహారా కొనసాగుతుందని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద ఘటనలను వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# ఆదిలాబాద్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘన స్వాగతం



**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 14(డిడి9 వార్త):**

ఆదిలాబాద్ జిల్లాలో ఆగస్టు 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి శుక్రవారం ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో జగదీశ్, డీఎస్పీ జీవన్ రెడ్డి తదితరులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్, సీనియర్ నాయకులు ముజహిద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్, మైనారిటీ నాయకులు షకీల్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

## పీఎం శ్రీ శ్రీ కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 14(డీడీ9 వార్త) :**



ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని బోధన్ రెవెన్యూ డివిజనల్ అధికారి విజయ కుమారి సూచించారు. శుక్రవారం బోధన్ అర్బన్ పరిధిలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ పాఠశాలను తహసీల్దార్ విట్టల్ తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. పాఠశాలకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు, బిల్లులు మరియు ఆర్థిక రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి వసతులను చూశారు. ల్యాబ్‌లో కంప్యూటర్ల వినియోగం, విద్యార్థుల ప్రాక్టికల్స్ విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలోని టాయిలెట్ల పరిశుభ్రతను చూసి, తాగునీరు, మరుగుదొడ్ల వసతుల్లో లోపాలు లేకుండా చూసుకోవాలని హెచ్చరించారు. విద్యార్థుల శారీరక వికాసానికి క్రీడా ప్రాంగణాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. పాఠశాల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, విద్యార్థుల వసతుల విషయంలో ఎలాంటి అలసత్వం వహించినా ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

# తగ్గెల్లి మంజీర నదిలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు

## డోజర్ సీజ్ చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 14(డీడీ9 వార్త) :**



సాలూర మండల పరిధిలోని తగ్గెల్లి మంజీరా పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్న స్థావరంపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు మెహర్ ఆనంద్, శంకర్ లు దాడి చేసి డోజర్‌ను పట్టుకున్నారు. నిరుపేదల సొంతింటి నిర్మాణాల కోసం ప్రభుత్వం మంజీరా తీరం నుంచి ఇసుక రవాణాకు పరిమిత సడలింపులతో అనుమతులు మంజూరు చేసింది. అయితే ఈ అనుమతులను ఆసరాగా చేసుకుని కొందరు నిబంధనలను పక్కనబెట్టి యంత్రాలతో అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. శుక్రవారం తగ్గెల్లి వద్ద డోజర్‌తో భారీగా ఇసుకను వాహనాల్లోకి నింపుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో రెవెన్యూ సిబ్బంది తక్షణమే క్షేత్రస్థాయికి చేరుకున్నారు. అధికారులను చూసి ఇసుక తరలిస్తున్న వారు పరారవ్వగా, ఘటనా స్థలంలో ఉన్న డోజర్‌ను సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, నదీ పరివాహక ప్రాంతంలో భారీ యంత్రాలతో తవ్వకాలు జరిపిన ఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది అనిరుద్ధ్, రెవెన్యూ సిబ్బంది ఫయాజ్ ఉన్నారు.

# జానకంపేట్ ఆలయ కమిటీ చైర్మన్ గా చిలుక రవికుమార్ ఏకగ్రీవ ఎన్నిక

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 14(డీడీ9 వార్త) :**

ఎడపల్లి మండలం జానకంపేట్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి కొలువుదీరింది. దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో శుక్రవారం రూపుదిద్దుకున్న పాలక మండలిలో చైర్మన్‌గా చిలుక రవికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలోనే వేదమంత్రాల సాక్షిగా దేవాదాయ శాఖ అధికారులు నూతన చైర్మన్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. జానకంపేట్‌కు చెందిన సంజీవ్ సాక్షి, ఉడుత గంగాధర్, జింక లక్ష్మి , రాణాకలాన్‌కు చెందిన మెట్టు రాజు, బల్లపాసుల నర్సారెడ్డి, నిజామాబాద్‌కు చెందిన గైక్వాడ్ మోహన్‌లు కమిటీ సభ్యులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రాంమోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటి లింగం, ఆత్మ కమిటీ చైర్మన్ క్రిష్ణారావు, ఆలయ ఈవో వేణు తదితరులు నూతన సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ... దక్షిణ భారతదేశంలోనే పేరుగాంచిన ఈ ఆలయ కీర్తి ప్రతిష్టలు పెంచేలా, భక్తుల మౌలిక వసతుల కల్పనకు నిరంతరం శ్రమిస్తానని వెల్లడించారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

**The imprint line should be printed legibly as Printed by Published by BATHULA KUMARA RAJA on behalf of GARUDA, printes at and published at H.No 2-86/1 PLOT NO. 26-SP, SY NO 420 sager highway, ragannaguda village, abdullapur mandal RANGAREDDY , TELANGANA- 502518**